


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 28 అక్టోబర్ 2025


# ఫలించిన మంత్రి తుమ్మల కృషి..

## ఖమ్మం నగరానికి మంచినీటికి శాశ్వత పరిష్కారం






-రూ.200 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

-పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అద్భుత ప్రణాళికలతో మంచినీటి సరఫరా

-8 నెలలు మున్నేరు నుంచి సురక్షిత నీరు, 4 నెలలు పాలేరు జలాశయం నుంచి

-గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా ఖమ్మం త్రీ టౌన్ కు మంచినీరు

-ఖమ్మానికి లకారం నుంచి నీటి సరఫరా

**ఖమ్మం (సూర్య బ్యూరో):** అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆయన సంకల్పంకు అడుగులు పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ G.O no.747 తేదీ 25.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు రూపకల్పనతో ఖమ్మం కార్పొరేషన్ ప్రజల కల సాకారం చేసిన అపర భగీరథుడిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖ్యాతి పెరిగింది. ఆయన తపనతో ఈ ప్రణాళిక రూపుదిద్దుకోగా, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని

2లో...

## రారండోయ్ వేడుక చే(చూ)ద్దాం..!

- నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు
- సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు సిద్ధం,- వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి



2లో...

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన

2లో...

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి








**ఖమ్మం (సూర్య బ్యూరో):** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్

2లో...

## మంత్రి శ్రీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లింగాల రవికుమార్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రీనన్న కు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజా సంఘాల చైర్మన్ లింగాల

2లో...



## మంత్రి శ్రీనన్నకు జన్మదిన

## శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ జన్మదిన

మొదటిపేజీ తరువాయి

శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాడు పార్లమెంట్ సభ్యుడిగా నేడు రాష్ట్ర మంత్రిగా ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర పేద వర్గాలకు నేనున్నానంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న అందరివాడు పొంగులేటి శ్రీనన్న అని లింగాల రవికుమార్ అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న పొంగులేటి శ్రీనన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోపలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలకు కృషి చేస్తున్నారని లింగాల రవికుమార్ తెలిపారు. పొంగులేటి శ్రీనన్న జన్మదినం సందర్భంగా ప్రజలకు వారు అందిస్తున్న సేవలకు గాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించి నూరేళ్లు ఆరోగ్యంగా ప్రజాసేవలో ముందుకు సాగాలని లింగాల రవికుమార్ ఆకాంక్షించారు.

## రారండోయ్ వేడుక చే(చూ)ద్దాం..!

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నేడు నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడిజిల్లాను హోరెత్తించేందుకు సిద్ధం అయ్యారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 09 గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా నేలకొండపల్లిలో వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బైక్ ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 09.30గంటలకు వరంగల్ క్రాస్ రోడ్డులో, ఉదయం 10గంటలకు కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో కేక్ కటింగ్ ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు ముదిగొండ మెయిన్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, మధ్యాహ్నం 12గంటలకు ఖానాపురంలోని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఎం పి డి ఓ గా బాధ్యతలు స్వీకరించిన వర్ష



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి వర్ష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన రోజరాణి బదిలీ కావడంతో గత కొంత కాలం ఎంపీఓ గా పనిచేసిన రాంరెడ్డి ఉపేందరయ్య శనివారం వరకు ఎంపీడీఓ గా పనిచేసారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ వన్ ద్వారా సెలెక్ట్ ఐన వర్ష అధికారిగా నియమించారు .

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు...

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి








మొదటిపేజీ తరువాయి

నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు



కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన మంత్రి తుమ్మల కృషి.. ఖమ్మం నగరానికి మంచినీటికి శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం నగరానికి అద్భుత స్థాయిలో నీటి సరఫరా వ్యవస్థను రూపొందించారు.

**మున్నేరు, పాలేరు నుంచి నీటి సరఫరా...**

నగరానికి సంవత్సరమంతా నిరంతరంగా మంచినీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు. మున్నేరు నది నుంచి ఎనిమిది నెలలపాటు నీటి సరఫరా జరుగుతుండగా, వేసవి నెలల్లో పాలేరు జలాశయం నుంచి నీరు అందించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ విధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి నిరాటంకంగా రక్షిత నీటి సరఫరా జరిగేలా ముందు చూపుతో ప్రణాళికలు చేశారు.

**గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా త్రీ టౌన్ కు నీరు**

గతంలో నగరంలోని త్రీ టౌన్ ప్రాంతాలకు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించబడేది. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునిక సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయనున్నారు.

**ఖమ్మం నగరానికి ప్రధాన వనరుగా లకారం ....**

ఇప్పటివరకు ఖమ్మం నగరానికి ప్రధానంగా లకారం ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతోంది. అయితే, నగర విస్తరణతో పాటు జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్న వనరులు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. దీనికి పరిష్కారంగా కొత్త పైపులైన్ వ్యవస్థలు, ఫిల్టర్‌బెడ్‌లు, పంప్‌హౌస్‌లు నిర్మించే ప్రణాళిక సిద్ధమవుతోంది.

**ఖమ్మం అభివృద్ధికి పునాది**

రక్షిత మంచినీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్‌లో ఖమ్మం నగర అభివృద్ధికి పునాది వేయనుంది. మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో కూడా ఈ ప్రణాళిక కీలక పాత్ర పోషించనుంది.

**మంత్రి తుమ్మల సంకల్ప ఫలితం**

గతంలో మంత్రిగా ఉన్నప్పటి నుంచే ఖమ్మం నగర అభివృద్ధి పట్ల తుమ్మల నాగేశ్వరరావు గారు చూపిన చిత్తశుద్ధి, నిరంతర కృషి ఈరోజు ఫలితాలుగా మారాయి. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల చూపిన చొరవ, కృషి ఫలితంగా కాంగ్రెస్ సర్కారు 200 కోట్లు కేటాయించిందని, ఖమ్మం నగర ప్రజలు గౌ. ముఖ్య మంత్రికి మరియు మంత్రి తుమ్మల గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



మొదటిపేజీ తరువాయి

ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్ళను ఎంపిక చేశారని, దీనిపై విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెంబర్ 17 స్థలం నెం. 42లో 5 సెంట్లు నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకి మంజూరు చేసిందని, దీనిని ఇస్రం కుటుంబ రావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులలో అక్రమంగా ఎక్కించుకొని ఆక్రమించుకున్నారని, తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులు, తహసిల్దార్ బోనకల్ మండలంకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరి వీరమ్మ తన భర్త కొత్తూరి కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధులు కొంత కాలం క్రితం మృతి చెందారని, తనకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా నని తనకు ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవకాశం మేరకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డీఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏఓఐ సౌత్ సెంట్రల్ జోన్ మహాసభనుజయప్రదం చేయండి

**-తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**
**-వైరాలో ఎల్ఐసి ఏఓఐ జోనల్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ**




వైరా సూర్య ఆర్సిః-
ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (సిఐటియూ అనుబంధం) సౌత్ సెంట్రల్ జోన్ 6వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్ కోరారు. సోమవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రైతు సంఘం నాయకులు కొంగర సుధాకర్, ఎల్ఐసి ఏఓఐ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు ఎల్ఐసి ఏఓఐ జోనల్ 6వ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ్ ఎల్ఐసి, ప్రొటెక్ట్ ఏజెంట్స్ నినాదంతో ఎల్ఐసి ఏఓఐ పనిచేస్తుందని అన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులను ఉపసంహరించాలని, పెండింగ్లో ఉన్న ఏజెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, క్లాబ్యాక్ క్లాస్ నిలుపుదల చేయాలని, ప్రతి పాలసీపై గరిష్ట వయస్సును 55 సంవత్సరాలకు పైబడి పెంచాలని, మొదటి సంవత్సరం కమిషన్ పాత పద్ధతిలో చెల్లించాలని, వెల్ఫేర్ ఫండ్ ప్రవేశపెట్టాలని తదితర డిమాండ్లతో ఎల్ఐసి ఏఓఐ పనిచేస్తుందన్నారు. నవంబర్ 8, 9 తేదీలలో ఖమ్మంలో జరిగే సౌత్ సెంట్రల్ జోన్ మహాసభలో ఎల్ఐసి ఏఓఐ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ సురజిత్ కుమార్ బోస్, ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.మంజు నాథ్, ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి.జి దిలీప్, సిఐటియు జాతీయ కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిఐటియు ఆల్ ఇండియా ట్రెజరర్ ఎం. సాయిబాబా పాల్గొంటారని తెలిపారు. అధిక సంఖ్యలో ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

**-శిధిలావస్థలో ఉన్న బిల్డింగ్ తొలగించి నూతనంగా తరగతి గదులు నిర్మించాలి**
**-లైబ్రరీ మంజూరు చేయాలి, మరుగుదొడ్లు నిర్మించాలి**
**-పిడి పోస్ట్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు,-వైరాలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**
**-విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎం హాస్టల్ సొంత భవనం మంజూరు చేయాలి**
**-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**
**-కళాశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్న సిపిఐ(ఎం) బృందం**





వైరా సూర్య ఆర్ సిః
ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న మౌళిక సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని, తగిన స్థాయిలో నిధులు కేటాయించి ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం సిపిఐ(ఎం) బృందం సందర్శించి తరగతి గదులు, కళాశాల ఆవరణమంతా పర్యటించి సమస్యలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతితో పాటు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ శిథిల స్థాయిలో ఉన్న కళాశాల పాత భవనం తొలగించి పూర్తిస్థాయి తరగతి గదులతో నూతన భవనం నిర్మించాలని కోరారు. ఇప్పటికే మూడున్నర కోట్ల రూపాయలతో అంచనాలను ఇంజనీరింగ్ అధికారులు వేశారని, రాష్ట్ర ప్రభుత్వం అట్టి నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు అదనపు గదుల కోసం ఆనాటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి 25 లక్షలు మంజూరు చేసి బిల్డింగ్ పనులు ప్రారంభించినా ప్రభుత్వం, ఆర్థిక శాఖ నిధులను విడుదల చేయకపోవడంతో భవనం అసంపూర్తిగా మిగిలి ఉందని, వెంటనే అట్టి నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ సౌకర్యం లేక విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి రోజు కళాశాలకు రావటం ఇబ్బందిగా ఉందని వెంటనే సొంత భవనం నిర్మించాలని కోరారు. విద్యార్థినిలకు కళాశాల ఆవరణంలోనే హాస్టల్ భవనం నిర్మించాలని కోరారు. లైబ్రరీ సౌకర్యం లేక రోజు వారి విజ్ఞానం విద్యార్థులకు అందుబాటులో లేదని, వెంటనే లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరారు. పిడి పోస్ట్ లేక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు బృందం దృష్టికి తీసుకొచ్చారని ప్రభుత్వం వెంటనే పిడి పోస్ట్ భర్తీ చేసి, గేమ్స్ మెటీరియల్ ఇవ్వాలని కోరారు. కళాశాలలో బాలురులకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తగిన స్థాయిలో మరుగుదొడ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరారు. విద్యార్థులకు మూడు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్స్ అందడం లేదని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పైన డిప్యూటీ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, స్థానిక శాసనసభ్యులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సిపిఐ(ఎం) కోరుతుందని భూక్యా వీరభద్రం అన్నారు. జూనియర్ కళాశాల సమస్యల పై ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన బృందంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహనరావు, అమరనేని కృష్ణ పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**-మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
ది 28.10.2025 మంగళవారం నాడు మధ్యాహ్నం 1.30 గంటలకు పొన్నెకల్లు గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ గృహముల సముదాయమును గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య గారు పరిశీలిస్తారు, మధ్యాహ్నం 2.00 గంటలకు బర్లగూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం మన ప్రియతమ నాయకులు గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య గారిచే ప్రారంభించబడుతుంది, మధ్యాహ్నం 2.30 గంటలకు పండితాపురం బస్టాండ్ వద్ద గల రైతు వేదికలో ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొంటారు కావున మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయగలరని ఆయన పేర్కొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి!

**- మండల వ్యవసాయ శాఖ అధికారి బి తారా దేవి.**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
కామేపల్లి మండలం లో కామేపల్లి, పాత లింగాల, కొమ్మినేపల్లి రైతు వేదికల నందు నేడు ఉదయం 9 గంటల కురైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులు పత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి మద్దతు ఏ విధంగా అమ్ముకోవాలో తెలిపేట టువంటి కపాస్ కిసాన్ యాప్ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మరియు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద శాస్త్రవేత్తలు సలహాలు సూచనలు ఇవ్వనున్నారు కావున అధిక సంఖ్యలో రైతులు పాల్గొని ఈ యొక్క రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు,

# యూనియన్ ఆఫీస్ ప్రారంభించిన ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
నగరంలో వివిధ ప్రాంతాల్లో పూలు అమ్ము కొనే వారికి ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం ఏరియాలో యూనియన్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ గౌరవ సలహాదారులు షేక్ మహమూద్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మోయిన్, షేక్. ఖాజా మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో సుమారు మూడు వందల మంది రకరకాల పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో వారికి ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు సమస్యల పరిష్కారానికి ఫ్లవర్ మర్చంట్ యూనియన్ ఆఫీస్ యూనియన్ సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యాలయం యూనియన్ గౌరవ సలహాదారులు షేక్ మహమూద్ చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ శ్రీను, షేక్ సర్దార్, ఉపాధ్యక్షులు ఎం రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఆర్ వెంకన్న, కోశాధికారి షేక్ శభాష్ అహ్మద్ కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్, కో కన్వీనర్ డి సురేందర్ సిపిఐ 44వ డివిజన్ కార్యదర్శి యూనియన్ ఇంచార్జ్ దుంగ్రోతు శేఖర్ నాయక్, షేక్ ఇస్మాయిల్, శివ, షేక్ . రంజాన్ అలీ, షేక్. మహిబూబ్,జానీ, మరియు కమిటీ సభ్యులు కృష్ణవేణి, లాల్ బి, ముంతాజ్, రజిత పాల్గొన్నారు.

# డోలామైట్‌లో నష్టాలు వస్తున్నాయని..
# పని చేసే కార్మికులను తొలగించే ప్రయత్నాలు మానుకోవాలని..టియుసిఐ

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 26)మండలంలో మాదారంలోని స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను నష్టాల పేరిట తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ )జిల్లా కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు.(సోమవారం) స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ జరిగింది.ఈ జనరల్ బాడీ లో జి రామయ్య మాట్లాడుతూ రైల్వే సైడ్, డస్ట్ క్లీనింగ్ లో, పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కంపెనీ నష్టాలు ఉన్నాయని పేరిట ఉన్న కార్మికులను తగ్గించాలని కుట్ర చేస్తుందని వారు ఆరోపించారు 20,30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత కల్పించవలసిన పాలకులు మోడీ ప్రభుత్వం ప్రధానంగా స్టీల్ ప్లాంట్ ను అదాని అంబానికి అప్పజెప్పడం కోసమే నష్టాలు అనే ఒక నాటకం ఆడుతూ కంపెనీని దివాలా దీపిస్తూ వారికి అప్పజెప్పే దీనిపై ఆధారపడ్డ వందల వేలాదిమంది కార్మికులను రోడ్లపాలు చేసే విధానాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు ధరలు పెరిగిపో తుంటే కార్మికుల వేతనాలు కరిగిపోతున్నాయని వారి ఆరోపించారు ,వేతనాలు పెంచవలసిన పాలకులు కంపెనీ నష్టాలలో ఉందని వేతనాలు పెంచకుండా మాస్టర్లు తగ్గించి కార్మికులను తీవ్ర మనోవేదన గురి చేస్తున్నారని వారన్నారు, ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కాంట్రాక్ట్ టెండర్లను పిలవాలని వారికి పని కల్పించాలని వారి డిమాండ్ చేశారు. టెండర్లు లేక నాలుగు నెలలు గడుస్తున్న కొత్త టెండర్లను పిలవకుండా కాలం వెళ్లదీస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని వారి




విమర్శించారు.మాదారం విశాఖపట్నం డోల్ మైట్ మైన్స్ లో కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వటం లేదని వారు ఆరోపించారు.కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం వలన వేతనాలపై యాజమాన్య తెలివితేటలతోటి పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరికీ వీఆర్ఎస్ ఇచ్చి కాంట్రాక్ట్ కార్మికుల చేత పెట్టి చాకిరి చేస్తుందని వారు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేసే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వారు కోరారు. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్ట్ కార్మికులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు.కావున కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారి పనికి భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవీణ్ ఈ కన్నా అంటే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ జనరల్ బాడీలో అయుసిఐ మండల కార్యదర్శి ధరావత్ సక్రు మండల నాయకులు నాయకులు వీరు ,ఖైరుద్దీన్, మీరా, శివ ,సుమన్ ,సంతు, లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు..

---

# విద్యారత్న అవార్డు అందుకున్న సాయిస్ఫూర్తి కళాశాల ప్రిన్సిపాల్ పూటుకూరి.శేషారత్నకుమారి

## -బ్రెయిన్ ఓ విజన్ అవార్డ్స్-2025 వారి సౌజన్యంతో

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పూటుకూరి.శేషారత్నకుమారి కి భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు-2025లభించింది. ఈ అవార్డు 25 సంవత్సరాలుగా పరిశోధన మరియు విద్యా రంగం యొక్క ఆదర్శప్రాయమైన సహకారాన్ని గుర్తించడం, సమాజం పట్ల అచంచలమైన నిబద్ధతతో విద్య%ఆ%సామాజిక కార్యక్రమాలలో సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా పూటుకూరి.

శేషారత్నకుమారి కి అక్టోబర్ 25 న విద్యారత్న అవార్డు-2025సగర్వంగా అందించబడింది. డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, టి హబ్ హైదరాబాద్, నాస్కామ్ మరియు బ్రెయిన్ ఓ విజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గణేష్ నాగ్ దొడ్డి మాట్లాడుతూమా స్పాన్సర్ల సహకారం మద్దతుదారుల ఔదార్యంతో భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు-2025కు డాక్టర్ పూటుకూరి.శేషారత్నకుమారి ని ఆన్ లైన్ ఓటింగ్ లో 2.9లక్షల మంది పాల్గొన్నగా భారతదేశం లో 20 రాష్ట్రాల నుంచి వచ్చిన 3000 మంది




నామినేషన్ లో 12 కేటగిరీల్లో 250 మందికి అవార్డు రావడం జరిగిందని చెప్పారు. విద్య రంగంలో అంకితభావంతో పని చేసేవారిని ప్రోత్సాహకంగా అందించబడుతుందని ప్రోత్సాహాన్ని అందించడం లేదా ప్రేరేపించబడే పరిస్థితిని చూపినందుకు ప్రతిష్టాత్మకమైన భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025తో హైదరాబాద్ లో సత్కరించింది.ఈ సందర్భంగా కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్,విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

---

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

## మాలమహానాడు జిల్లా నాయకులు బైరం సుందర్ రావు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని మాల మహానాడు జిల్లా నాయకులు బైరం సుందర్రావు పిలుపునిచ్చారు.మండలం లోని రామచంద్రాపురంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట కు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజ్యాంగ ఫలాలను ప్రతీ ఒక్కరూ అందుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ పిల్లలను విద్యలో అగ్రగామిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను అందుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని



పేర్కొన్నారు. చదువు వలనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.అందుకు ఉదాహరణ అంబేద్కర్ ను చూపాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చునని అన్నారు.విగ్రహం ఏర్పాటు కు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సంఘం జిల్లా నాయకులు బైరం దినేష్ కుమార్, సంఘం ప్రతినిధులు కొడుమగుండ్ల దావీదు,పెరుమాళ్ళ సోమయ్య,ఎం.ప్రకాష్ కొడుమగుండ్ల ప్రకాష్,కే స్వామిదాసు,కళ్యాణ్, కె బాబు,ధార దీనయ్య, జక్కయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

# కవి వీరబాబు కు మాతృ భాషాశ్రీ సేవా పురస్కారం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని అనాసాగారం గ్రామా నికి చెందిన కవి చిలక బత్తిని వీరబాబు కు తెలుగు మాతృ భాషా శ్రీ సేవా పురస్కారం ను అందించారు.తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ,తెలుగు బాష కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కవి సమ్మేళనం ను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వీరబాబు కు అవార్డు ను అందించారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి,నిర్వాహకులు ఉషారాణి,యం.వీ.రత్నం పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం ప్రతి మంగళవారం ప్రారంభం

## - రైతులు హాజరుకండి సందేహాలు నివృత్తి చేసుకోండి



ఖమ్మం రూరల్ సూర్యా మేజర్ న్యూస్ :

రైతు నేస్తం కార్యక్రమం ప్రతి మంగళవారం రైతు వేదికలలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మరియు అధికారులచే రైతులకు సలహాలు సూచనలు ఇవ్వటానికి రైతు నేస్తం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు మరియు అధికారులు అప్పటికప్పుడే సందేహ నివృత్తి చేయడం జరుగుతుంది 28వ తారీఖున జరగబోయే రైతు నేస్తం కార్యక్రమంలో ప్రతి కొనుగోలు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాపాస్ కిసాన్ యాప్ గురించి మరియు మొక్కజొన్న కొనుగోళ్ల గురించి రైతులకు వివరించడం జరుగుతుంది. అలాగే ఇప్పుడు ఉన్న పంటల స్థితిగతులు మరియు పురుగులు తెగుళ్ల నివారణ చర్యలు రైతులకు వివరించడం జరుగుతుంది. కాబట్టి రైతు సోదరులందరూ కూడా ఎక్కువ సంఖ్యలో వీడియో కాన్ఫరెన్స్ ఉన్న మీ రైతు వేదికలలో హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుందిఈరోజు ఖమ్మం రూరల్ మండలం అరెకోడు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమా నగేష్ గారు కపాస్ కిసాన్ యాప్ పైనా రైతులకు అవగాహన కల్పించారు. ఈసారి %జజ×% కి పత్తి అమ్మాలంటే కచ్చితంగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని వెళ్ళాలని తెలిపారు. మండలంలో ప్రతీ రైతు వేదికలో ఒకటి చొప్పున పత్తి తేమ శాతం పరీక్షించే యంత్రాలు అందుబాటులో ఉన్నాయి అని వాటిని ఉపయోగించుకొని తేమ శాతం చూసుకొని పత్తి మిల్లికి తీసుకొని వెళ్ళాలి అని మండల వ్యవసాయ అధికారి ఉమ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వో వి.వంశీ మరియు రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామం, గేటుకారేపల్లి సమస్యలపై ప్రజావాణిలో వినతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 27)సింగరేణి వీధిలైట్లు ఒక బజారులో ఉంటే ఇంకొక బజారులో ఉండవు. ఉన్న లైట్లు గ్రామపంచాయతీ కార్మికులు విద్యుత్ లైట్లు వేయటం గాని ఇక డ్రైనేజీ వ్యవస్థకు వస్తే ఏ బజార్ చూసిన ముక్కులు మూసుకొని నడవాల్సిందే.బంజేయడం గాని లేదు.గేటుకారేపల్లో వీధిల్కైట్లు,డ్కైనేజీ సమస్యపరిష్కారించాలని కోరుతూ డీవైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంa సోమవారం మండల కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాత్రి సమయంలో వీధి లేట్లు లేక పోవటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని వినతిలో తెలిపారు. గ్రామంలో డ్కైనేజీ వ్యవస్థ లేక పోవటంతో వర్షపు నీరు ఇండ్లలో నిల్వ ఉండి వ్యాధులకు కారణమవుతుందని తెలిపారు. గేటుకారేపల్లిలో సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో పీ. శ్రీనినాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్ లను కోరారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్, నాయకులు గడ్డం దిలీఫ్, కాకాటి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు

**వైరా సూర్య ఆర్సిః**





కార్తీక మాసంలో నేటి మొదటి కార్తీక సోమవారం కావడం తో శివాలయాలలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా సోమవారం పాత శివాలయం స్వయంభు శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాలకు చేరుకొని అభిషేకం నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం పాత శివాలయంలో సాయంత్రం ఆకాశదీపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆకాశ దీపాన్ని ధ్వజస్తంభం పై ఉంచి భక్తులకు దర్శనం కల్పించారు దీంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఆలయ ప్రాంగణంలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**




మన ప్రియతమ నాయకులు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రం లో మంగళవారం ఉదయం 10 గంటలకు తిరుమలాయ పాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు హాజరై పొంగులేటి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ కోరారు.

# సత్యసాయి వేద పాఠశాలలో శ్రీ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

**-కన్నుల పండుగగా తిలకించిన భక్తులు**





**వైరా సూర్య ఆర్ సిః**

వైరా లోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల నందు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి సోమవారం రోజున పాఠశాల ప్రాంగణంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం భక్తుల మధ్య అత్యంత ఘనంగా పేద పాఠశాల పండితులు శ్రీ దుర్భాకుల కుమార్ శర్మ అవధాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అవధాని శర్మగారు వివరిస్తూ 11 సార్లు 11 మంది 120 సార్లు రుద్ర పారాయణం జరిగిందని వివరించారు సత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రుద్రాభిషేకాలు 10 సార్లు నిర్వహించారని 11వదిగా వైరాలోని శ్రీ గోశాలలో ఉన్న వేద పాఠశాల నందు 1331 మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు పూర్తయ్యాయని తెలిపారు రుద్రాభిషేకం విశిష్టతను ఆయ భక్తులకు వివరించారు శివుడుని ప్రసన్నం చేసుకునేందుకు చేసే రుద్రాభిషేకం చేయడం చాలా మంచిదని అన్నారు శివుడు బోలా శంకరుడు అని అభిషేక ప్రియుడిని ఐశ్వర్య ప్రధాతని కోరిన వెంటనే కోర్కెలు తీర్చేవాడు అలాంటి శివానుగ్రహం పొందడానికి పొందడానికి ఇహ లోకంలో ఉన్న కోరికలు పొందడానికి రుద్రాభిషేకం ఉత్తమమైనదని కుమార్ శర్మ తెలిపారు అనారోగ్యంతో బాధపడేవారు గృహ బాధలు గృహ పీడలు ఉండేటటు వంటివారు రుద్రాభిషేకం చేసుకోవడం మంచిదని ఈ రుద్రాభిషేకాన్ని ఏరోజైనా ఆలయాల్లో గాని శివాలయాల్లో గాని గోశాలలో గాని స్వగృహం నందు కూడా ఆచరించుకోవచ్చని తెలిపారు అయితే జ్యోతిష్య శాస్త్ర ప్రకారం కొన్ని ప్రత్యేక రోజుల్లో రుద్రాభిషేకం వంటివి చేసుకోవడం విశేషమైన పలదాయకం అని చెప్పారు ఈ రుద్రాభిషేకం సంవత్సరంలో మహాశివరాత్రి రోజు మాసములలో మాస శివరాత్రి రోజు శ్రావణ కార్తీక మాసం వంటి విశేషమైన మాసములలో చేసుకోవచ్చు అలాగే వారాలలో సోమవారం రోజు తిథులను తిథులలో ఏకాదశి త్రయోదశి చతుర్దశి పౌర్ణమి రోజుల్లో రుద్రాభిషేకాలు చేసుకోవడం చాలా విశేషమని కుమారి శర్మ అవధాని తెలియజేశారు



ఈ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం రెండు విధాలుగా చేసుకొనవచ్చునని శివాలయముకు వెళ్లి తమ గోత్రనామాలతో ఇతరుల చేత చేయించుకొనుట అభిషేక అనంతరం తీర్థ ప్రసాదం స్వీకరించుట ఒక పద్ధతిని అయితే ఇందులో స్వయంగా అభిషేకం చేసుకున్న తృప్తి లభ్యం కాదని అన్నారు. భగవంతుని అర్పించే విధానాలను రుద్రాభిషేకం ఒకటని అందుచేత ఇంట్లో చేసుకోవటంలో ఎలాంటి దోషం ఉండదని ఏ పూజ వ్రతాలు చేసిన భగవంతునిపై భక్తి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని కుమార శర్మ వివరించారు. సత్యసాయి బాబా వారికి హారతులు ఇచ్చిన అనంతరం మంత్రపుష్పం అనంతరం భక్తులకు మాత రాధిక కామేశ్వరి భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం భక్తులకు వేద పాఠశాల ఆవరణలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు

ఈ అభిషేక కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు సత్యసాయి సంస్థల వైరా కన్వీనర్ చల్లగండ్ల సత్య కుమార్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు డైరెక్టర్ రేచర్ల సత్య నారాయణ సత్యసాయి భక్తులు చింతోజు నాగేశ్వరరావు కన్యదారి హనుమాయమ్మ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులు ఏపూరి రాజారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు నాళ్ళ నాగేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు తోటకూర శ్రీకాంత్ ఉయ్యూరు రామకృష్ణ సత్యసాయి సేవా సంస్థల జిల్లా కమిటీ సభ్యులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన కారు

## ఒకరు మృతి దంపతులకు స్వల్ప గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





కారు ప్రమాద ఘటనలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామ ఎంట్రన్స్ యు టర్న్ వద్ద ఆదివారం రాత్రి కారు డివైడర్ ని ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తమిళనాడు కు చెందిన ప్రిన్స్, రేణుక రాణి దంపతులు, డి. అనీష్ కుమార్ ముగ్గురు ఒడిస్సాలోని కొరపుట్ నుండి చెన్నై కి వెళుతున్నారు. ఈ క్రమంలో పెనుబల్లి శివారులో యు టర్న్ వద్ద గేదె అడ్డు రావడంతో దానిని తప్పించ బోయి అదుపు తప్పి డివైడర్ని రైట్ సైడ్ టైరు ఢీ కొనడంతో 100 మీటర్ల పైగా పల్టీలు కొడుతూ పక్కనే ఉన్న మురికి కాలువలోకి దూసుకెళ్లి బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న డి. అనిష్ కుమార్(27) మృతి చెందగా ఎన్ ప్రిన్స్, ఎస్ రేణుక రాణి దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడిది చెన్నై లోని కాంచిపురం కాగా, మిగిలిన ఇద్దరిదీ కన్యాకుమరీ జిల్లా నాగర్ కోయిల్ చెందినవారీగా తెలుస్తుంది. బైబిల్ మిషన్ సంబంధించిన కాలేజీలో ముగ్గురు చదువుతున్నారు. ఒడిస్సాలో బైబిల్ మిషన్ మీటింగ్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని బాధితులు తెలిపారు. స్థానికులు గమనించి పోలీసులకు,108 ఫోన్ చేయగా పోలీసులు స్థానికుల సహాయంతో కాలువలో పడిపోయిన కారులోని వారిని బయటకు తీసి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అనీష్ కుమార్ మృతి చెందాడని ఆసుపత్రి వర్గాలు తెలియజేసారు. మృతుడి తండ్రి దొరయ్ పిర్యాదుతో వీఎం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 28 అక్టోబర్ 2025

# దళితులపై వివక్ష చూపిస్తే సహించం-టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు





**వైరా సూర్య ఆర్ సిః**

దళితులపై వివక్ష సూపిస్తే సహించేది లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం అధికారకలలోకి వచ్చినప్పటినుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల పైన దాడులు, వివక్ష, పెరిగాయని ఆయన పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ మతం ముసుగులో బిజెపి ఆగడాలు మితిమీరాయని త్వరలో ఆ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా కుల వివక్ష ఉండటం సిగ్గుచేటు అన్నారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి ,రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎర్ర బాబు,బొంతు రాంబాబులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరుతో హిందూ దేశంగా మలచటానికి మత స్వేచ్ఛను అరిస్తుందని అన్నారు దేశంలో దళితులకి మైనారిటీలకి ఆదివాసీలకి రక్షణ లేకుండా పోయిందని అన్నారు బిజెపి దుర్మార్గాన్ని ప్రజలు ఎండ కడతారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్ మాట్లాడుతూ అత్యున్నత పదవులో ఉన్న సీజే బిఆర్ గవాయి పైన దాడి చేసిన నిందితున్ని శిక్షించాలని అన్నారు అదేవిధంగా హర్యానా పోలీస్ శాఖలో అడిషనల్ డీజీగా పనిచేస్తున్న పురాన్ కుమారుని కుల వివక్షతో వేధించి ఆయన మరణానికి కారణమైన అధికారులను రాజకీయ నాయకులను కఠినంగా శిక్షించాలని అన్నారు లేని పక్షంలో నిరసన ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఐక్యవేదిక నాయకులు పూర్ణ కంటి రామారావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రజల్ని డబ్బులకి, మందుకి బిర్యానీకి అలవాటు చేసి, మీటింగ్లకు తిప్పటం అవగాహన సదస్సులకు కూడా డబ్బులు అడుగుతున్నారని గుర్తు చేశారు. దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దాడులను వ్యతిరేకిస్తూ దశలవారీగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు స్థానిక వైరా ఎమ్మెల్యే సభకి వస్తానని రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారులు, దండోరా శ్రేణులు అసహ నం వ్యక్తం చేశారు రిజర్వేషన్ లో గెలిచిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాజ్యాంగంపై జరిగిన దాడికి నిరసనగా జరుగుతున్న సభకు రాకపోవడం నిర్వాహ కుల్లోన్ ఆశ్చర్యాన్ని కలిగించింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొంతు సమత సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి. తెలంగాణ ఉద్యమ నాయకులు సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, బీసీ సంఘం నాయకులు ఓరు శ్రీనివాసరావు సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి యలదండి బాబు మీతోడు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నందిగామ మనోహర్,ఎస్సీ విద్యార్థి విభాగం నాయకుడు నాగరాజు బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు అనంతరం సభ నిర్వహించిన గౌరవరపు జగదీష్ కి సన్మానం చేశారు ఆయనతోపాటు కులాంతర వివాహం చేసుకున్న బొంతు రాంబాబు దంపతులకు సన్మానం చేసి అభినందించారు.

# నిరుద్యోగంతో యువత పెడదారులు

## -గేటుకారేపల్లిలో డీవైఎఫ్ఐలో చేరిన యువకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్27)రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి చూపాల్సిన పాలకులు ఆ దిశగా ఆలోచించక పోవటంతో నిరుద్యోగంతో విసుగు చెందిన యువత పెడదారులు పట్టుతున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లినరేష్,జిల్లా కార్యదర్శి బడ్డు మధు, సహాయకార్యదర్శి ఆదెర్ల వినయ్లు అన్నారు. సోమవారం గేటుకారేపల్లిలో ఆదెర్ల వినయ్ ఆధ్వర్యలో యువకులు డీవైఎఫ్ఐలో చేరారు.వీరికి డీవైఎఫ్ఐ నాయకులు సంఘ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ యువతకు విద్యా, ఉద్యోగం,ఉపాధి కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. దేశభక్తిగల సంఘంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను చ్కెతన్యం చేయటంలో ముందుందన్నారు. రాజ్యాంగబద్దంగా క్రమశిక్షణతో ముందుకు వెళ్తున్న డీవైఎఫ్ఐ పట్ల యువకులు ఆకర్షితులు అవుతున్నారన్నారు. గేటుకారేపల్లి గ్రామ కమిటీ ఎన్నికగేటుకారేపల్లిలో డీవైఎఫ్ఐ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంట విజయ్,కార్యదర్శిగా కాకాటి పఅథ్వి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ పాషా మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, నాయకులు వేపె వంశీ, మేకల బాబు, చెంచు ఈశ్వర్, నాగవరపు చందు, ఉప్పెల అఖిల్, పెరిక ప్రేమ్ కుమార్, బాణాలపల్లి చందు,మర్రి రాకేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు రాములమ్మ మఅతి

## -ఘనంగా నివాళ్లు అర్పించిన నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 27) సింగరేణి మండలంలోని సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు చీమలపాడు చెందిన చెవుల రాములమ్మ(68) సోమవారం మృతి చెందారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య అత్తగారైన రాములమ్మ వయోభారంతో బాధపడుతున్న ఆమె తుడిశ్వాస విడిచారు. మృత దేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా,పోడు సమస్య, కూలి పెంపు పై జరిగిన పోరాటాలలో సీపీఐ(ఎం) కు అండగా ఉంటూ రాజీ లేకుండా వ్యవహరించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు రాచబంటి పుల్లయ్య, మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపోతు భద్రయ్య,యనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, భూక్య శ్రీను, మాలోతు హనుమ, వాంకుడోత్ రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన 37 మంది దంపతులతో ఈ వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, భక్తుల కష్టాలను తొలగించి,సమాజంలో సత్యనిష్ఠను స్థాపించేందుకు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహిస్తారని తెలిపారు. కార్తీకమాసంలో పుణ్యక్షేత్రాలలో వేద మంత్రోచ్ఛారణ మధ్య జరిగే వ్రతాలలో పాల్గొంటే రెట్టింపు ఫలితాలు ఉంటాయన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో ఈ కార్తీకమాసంలో ప్రతీ సోమవారం,ఏకాదశి,పౌర్ణమి తిథుల్లో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు ఎటువంటి రుసుము లేకుండా పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్తీకపౌర్ణమి రోజు కార్తీక దీపోత్సవం కూడా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు మారుతి రఘు రామకృష్ణ,అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్‌ను వెంటనే విడుదల చేయాలి...

## -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అన్నారు.ఈనెల 30న జరిగే బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని జలగం నగర్ లోని ఉన్నత పాఠశాల వద్ద సోమవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా పాలన అంటూ అధికారం చేపట్టిన కాంగ్రెస్ విద్యారంగంపై చులకన భావంతో ఉన్నదని విమర్శించారు.విద్యారంగాన్ని పట్టించుకోకపోతే గత బిఆర్ఎస్ కు పట్టిన గతే,కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు.సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ...ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాల లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.హాస్టల్ లో విద్యార్థినిలపై లైంగిక వేధింపులు,ఆత్మహత్యలు ప్రతి తరగతి గదికి టీచర్ లేకపోవడం పీఈటీ,పీడీలు లేకపోవడం,వసతి గృహాల్లో ఎలుకలు కొరకడం,నాణ్యత లేని భోజనం,మరుగుదొడ్లు లేకపోవడం ఇలాంటి ఎన్నో సమస్యలు తాండవం చేస్తున్నాయని ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న జరిగే బంద్ ను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉమేష్,సూర్య,లక్ష్మణ్,నవీన్,భాను,రాజు,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మట్టా.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యుల హాజరు రిజిస్టర్ను పరిశీలించి,రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.ఆసుపత్రిని పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిని పరిశీలించారు, త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి

## –జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాడనికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపునిచ్చారు.సోమవారం సిపిఐ మండల కార్యాలయంలో మండల కౌన్సిల్ మరియు ముఖ్య కార్యకర్తల సమవేశం ను రాయల మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడు తూ... సిపిఐ వందేండ్ల చరిత్రను, నిర్వహించిన ఉద్యమాలను చేపట్టిన ప్రజా పోరాటాలను వాడవాడలో,గడప గడపకు తీసుకెళ్లాలన్నారు.సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన అనేక ప్రజా పోరాటాలను చేసి విజయాలను అందించిన సిపిఐ వందేళ్లా ఘన చరిత్ర నేటి తరానికి, ఇంటింటికి,గడపగడపకు అందించటంతో పాటు యువతరంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించడమే శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. అఖిలభారత స్థాయి సిపిఐ 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలను మన ఖమ్మం లో నిర్వహించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కార్యవర్గ సభ్యులు



కర్నాటి నళిని రాణి,పాలపాటి అశోక్,కౌన్సిల్ సభ్యులు పోలంపల్లి నారాయణ, చావా గణపతి,తమ్మిశెట్టి మమత,ఎస్.కె సత్తార్, వల్లాల కృష్ణ,బాలిన కృష్ణంరాజు,అలేటి మహేష్, మేకల పుల్లయ్య, కాశాబోయిన అయోధ్య తదితరులు పాల్గోన్నారు.

# హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సోమవారం నాడు వెంగళరావు నగర్ కాలనీలో డోర్ టు డోర్ ప్రచారం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ లో డోర్ టు డోర్ ప్రచారం చేసి ప్రజలతో మమేకమై ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను.. సంక్షేమ పథకాలను వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కూడా భాగస్వామ్యం కావాలని అందరికీ అందుబాటులో ఉండే స్థానిక వ్యక్తి మంచి మనిషి అయినటువంటి నవీన్ యాదవ్ కి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి మీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడంలో పాలుపంచుకోవాలని డాక్టర్ దయానంద్ జూబ్లీహిల్స్ ప్రజలకు వివరించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తో పాటు సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ బాబు , సత్తుపల్లి నియోజకవర్గ ఐ ఎన్ ఎస్ యు అధ్యక్షులు సందీప్ , దీపక్ , మరియు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సంతాపం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

కూసుమంచి మాజీ ఎం. పి.టి.సి మాదాసు ఉపేందర్ అన్నగారైన మాదాసు వెంకన్న ( వెంకులు) అనారోగ్య కారణంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మరణించినారు. కూసుమంచి లోని వారి స్వగృహం ఎస్.సి కాలని లోని వారి పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్,భూక్యా సురేష్ నాయక్,బానోత్ పీర్యా నాయక్, గుండా విజయ్ పాల్ రెడ్డి,బెల్లంకొండ శరత్ గౌడ్,మొహమ్మద్ శంషుద్దీన్, అంతోటి వెంకన్న,గుండా భూపాల్ రెడ్డి,కందుల వెంకన్న,గుండా లింగారెడ్డి, షేక్ నాగుల్ మీరా,గుండా రజినీ రెడ్డి,బెల్లంకొండ కిరణ్ గౌడ్,చెన్ను రవి, గుండా బుచ్చిరెడ్డి,నాగిరెడ్డి రంగారెడ్డి,కనకం యాకుబ్, కందుల మల్లయ్య, అలేటి రాంబాబు , మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, కళ్లెం శేశిరెడ్డి తరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

# పెన్షన్ కోసం వెళ్లి ప్రాణాలు వదిలిన వృద్ధుడు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి శేషయ్య (70) అనే వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం వృద్ధాప్య పింఛన్ డబ్బుల కోసం శేషయ్య గ్రామంలోని ఐవోబీ బ్యాంకుకు వెళ్లాడు. పింఛన్ తీసుకున్న శేషయ్య ఇంటికి వెళ్లేందుకు హైవే దాటుతుండగా వరంగల్ నుంచి ఖమ్మం వైపు వెళ్లే కారు శేషయ్యను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శేషయ్య తలకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం అదే కారులో తిరుమలాయపాలెంలో సీహెచ్సీకి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మార్గం మధ్యలోనే శేషయ్య మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి రమేశ్, శంకర్, ఇద్దరు కొడుకులు, కూతురు, భార్య సావిత్రి ఉన్నారు. చిన్న కొడుకు శంకర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం శేషయ్య మృతదేహాన్ని ఖమ్మం మార్చురికి తరలించారు.

# రైతు నేస్తంలో పాల్గొనండి సందేహాలు నివృత్తి చేసుకోండి

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



రైతు నేస్తం లో పాల్గొని రైతులు సందేహాలు నివృత్తి చేసుకోవలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమం ప్రతి మంగళవారం రైతు వేదికలలో జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 28 వ తారీకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుందని ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలకు వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, అధికారులచే రైతులకు సలహాలు సూచనలు అందజేస్తారు. రైతు నేస్తం కార్యక్రమంలో ప్రతి కొనుగోలు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాపాస్ కిసాన్ యాప్ గురించి మొక్కజొన్న కొనుగోళ్ల గురించి రైతులకు వివరించడం జరుగుతుంది. అలాగే ఇప్పుడు ఉన్న పంటల స్థితిగతులు, పురుగులు తెగుళ్ల నివారణ చర్యలు రైతులకు వివరించడం జరుగుతుంది. కాబట్టి రైతు సోదరులందరూ కూడా వీడియో కాన్ఫరెన్స్ ఉన్న మీ రైతు వేదికలలో హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

## –ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈనెల 31న నేలకొండపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి అన్నారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ... రక్తదాన శిబిరానికి ప్రజాప్రతినిధులు,యువతీ, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్,ముదిగొండ సీఐ మురళి,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుకు 50వేలు ఇవ్వాలి మాదినేని..

### -తాసిల్దార్ అరుణకు వినతి పత్రం అందించిన సిపిఎం పార్టీ బృందం

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



అకాల వర్షం వల్ల పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా దర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల నుండి కురుస్తున్న అకాల వర్షాల వల్ల నష్టపోయిన పెసర,పత్తి పంటలను సోమవారం పరిశీలించారు. మండల పార్టీ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన పాడైపోయిన పంటల పరిశీలన కార్యక్రమంలో ఆయన పాల్గొని పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ రైతు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం ఆలోచించాలని పెసలు చేతికొచ్చే సమయంలో వర్షాలు కురవడం వల్ల పంటలు డ్యామేజ్ అయ్యాను మార్కెట్ ద్వారా పెసలు కొనుగోలు చేస్తానని చెప్పిన ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నష్టపోయిన పంటను అంచనా వేయకుండా మాయమాటలతో రైతులను మోసం చేస్తున్నారని రైతులు వద్ద పత్తి ఉన్న సమయంలో సిసిఐ ప్రస్తావన రాలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని నష్టపోయిన రైతులకు 50,000 పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం తాసిల్దార్ నారపోగు అరుణను కలిసి పలు డిమాండ్లతో కూడిన వెనుక పత్రాన్ని వారు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొప్పులు కృష్ణయ్య,తాల్లపల్లి కృష్ణ, మండల పార్టీ కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు శ్రీనివాసరావు యోహాన్ పాల్గొన్నారు.

## విద్యుత్ సర్క్యులర్ తెలంగాణ రైతులకు మరణశాసనం ..బొంతు

### -తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)




కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 9 న రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించిన విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ అమలు జరిగితే తెలంగాణ రాష్ట్ర రైతులకు మరణశాసనం అవుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.సోమవారం సంక్రాంతి రామచంద్రయ్య భవన్ లో దారగాని రాములు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం కొణిజర్ల మండల మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు కు విద్యుత్ పంపిణీ అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. గత ఇరవై సంవత్సరాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు వ్యవసాయ రంగం కు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ నగదు బదిలీ లోకి మార్పు చేయాలని ప్రయత్నాలు ఉన్నాయి అని అన్నారు, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల చిన్న, సన్నకారు రైతులకు అత్యంత ప్రమాదకరం గా ఉంటుంది అని విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తిరస్కరించాలని కోరారు.వ్యవసాయం చేస్తున్న రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక సాగు కు రోజురోజుకు దూరం అవుతున్న నేపథ్యంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం కనీస మద్దతు ధరలు నిర్ణయం కోసం రైతులు ఉద్యమం లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు లో అనేక నిబంధనలు విధించింది అన్నారు.కపాస్ కిసాన్ యాప్ సృష్టించి అందులో రైతులు స్వయంగా తమ వివరాలను నమోదు చేయాలి అని ,తేమ శాతం 8 నుంచి 12 శాతం లోపు ఉండాలి అనే కఠిన నిబంధనలు రైతులకు నష్టం చేస్తుంది అన్నారు.ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యం బోనస్ 63 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా సినీయర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, చింత నిప్పు చలపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాలపల్లి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు, రైతు సంఘం మండల కార్యదర్శి యర్రమల మాధవరెడ్డి, బోయిన పల్లి శ్రీనివాసరావు,దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, చింత నిప్పు నరసింహారావు,అన్నవరపు వెంకటేశ్వరరావు,తాతా వెంకయ్య, చింత నిప్పు వెంకయ్య, కట్టా రాంబాబు, కావూరి సత్యం, చల్లా నారాయణ, తాటి పల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .రైతు సంఘం మండల అధ్యక్షులు చింత నిప్పు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, ఉపాధ్యక్షులు, యర్రమల మాధవరెడ్డి, దారగాని రాములు, సహాయ కార్యదర్శులు తాతా వెంకయ్య, చింత నిప్పు వెంకయ్య,డెవిడ్ విజయ రాజు తోపాటు 18 మందిని కమిటీ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన అవమానం...

### -ఐపీఎస్ పూరణ్ కుమార్ ఆత్మహత్య కుల ఉన్మాదాన్ని తీవ్రంగా ఖండించిన....

### -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్




వైరా సూర్య ఆర్ సిః

వైరా నియోజకవర్గ హెడ్ క్వార్టర్లు గల కామిశెట్టి కళ్యాణ మండపంలో దళితులపై దాడులకు నిరసనగా.గౌరవరపు డెవిడ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డా కోరిపల్లి శ్రీనివాస్ పాల్గొని... బిజెపి పాలనలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద, ఐపిఎస్. అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య వెనుక ఉన్న కుట్ర తీవ్రంగా ఖండించారు.సిజెఐ గవాయ్ రాజ్యాంగ వ్యవస్థ లో అత్యున్నత స్థానాన్ని ఆక్రమించిన సామాజిక వ్యవస్థలో ఆయన స్థానం మరవలేనిది అని బూటు దాడి ఘటన గుర్తు చేస్తుంది.... పూరన్ కుమార్ ఆయన ఒంటరితనం, అణిచేతల సత్యాన్ని చెబుతుందికుల రహిత అధికారస్వామ్యం మిథ్యా మారుతున్న ఈ సమకాలని సమాజంలోని ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయ వాదులు, అంబేద్కర్ వాదులు సంఘటిత కావాలని పిలుపునిచ్చారు... ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు దళితులపై దాడులను తీవ్రంగా ఖండించి సంఘటితం కావాలని సభను ఉద్దేశించి మాట్లాడినారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ, టిపిసిసి నాయకులు కట్ల రంగారావు కాంగ్రెస్ నాయకులు సుతకాని జైపాల్, మాజి ఎం పి పి.బొంతూ సమత. సిపిఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, సిపిఐ. జిల్లా నాయకులు ఎర్ర బాబు,ఎస్సీ ఎస్టీ బీసీ.మైనారిటీ సంఘం అధ్యక్షుడు పుర్ణకంటి రామారావు, మాజి జిల్లా ఇంఛార్జి ఉదయ్ స్వేరో, బీఆర్ఎస్ నాయకులు మద్దెల రవి,సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు, బీ ఎస్ పి.నాయకులు నాగరాజు, నీ తోడు స్వచ్ఛంద సంస్థ మనోహర్, బిసి సంఘం నాయకులు ఓర్సు శ్రీనివాస రావు , ప్రజా సంఘ నాయకులు సంగమేశ్వర రావు , బాబు గారు, తెలంగాణ మాదిగ కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు డిశాల వెంకన్న మాదిగ ,సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఆదూరి బాలకృష్ణ మాదిగ, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకయ్య బాబు మాదిగ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## వెంకటలక్ష్మి కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నేత పాలకుర్తి పరామర్శ



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



ఇటీవల మరణించిన ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ ఏరియాలో ఉన్న రాయారపు వెంకటలక్ష్మి కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, 21 వ డివిజన్ మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భర్త శ్రీనివాస్, కుమారుడు శశాంక్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పాలకుర్తి వెంట ఈ కార్యక్రమంలో వంగా సతీష్ , కట్టా బాలకృష్ణ, కొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దొండపాటి రమేష్-రేణుకల కుమారుడు ఆశ్రిత్-నవ్యల వివాహ వేడుకకు హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు..

## అధైర్య పడకండి మీకు అండగా నేనున్న డాక్టర్ లక్కినేని రఘు

### - ఫ్రాన్సిస్ దశదిన కర్మలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ లక్కినేని

కల్లూరు సూర్య టౌన్ అక్టోబర్ 27 :



పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన సీనియర్ సెక్యూరిటీ గార్డ్ తలమాల ఫ్రాన్సిస్ ( పిచ్చయ్య ) దశదిన కర్మలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు పాల్గొన్నారు. గత కొద్దిరోజుల క్రితం ఫ్రాన్సెస్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కార్యక్రమంలో డాక్టర్ లక్కినేని రఘు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరినీ ఓదార్చి, అధైర్యము చెందవద్దు మీకు అండగా నేనున్నానంటూ వారికి భరోసాను కల్పించారు చిన్న వయసులో అందర్నీ విడిచి ఆయన వెళ్లిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్రాన్సిస్ కుటుంబ సభ్యులు, అంబేద్కర్ నగర్ వాసులు పాల్గొన్నారు.

ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి
-డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య
3



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 28, అక్టోబర్ 2025

# అక్రమ తోలకం....

## అదుపులేని వేగం

- భయం గుప్పెట్లో ప్రజాప్రాణం
- వాహనాలకు ఫిట్నెస్ ఉండదు
- డ్రైవర్లకు లైసెన్సులు ఉండవు
- డ్రైవర్ వయసు అతి తక్కువ
- వేగం అతి ఎక్కువ



అశ్వారావుపేట
టౌన్ సూర్య మేజర్ న్యూస్

అశ్వారావుపేట పట్టణంలో ఇసుక,మట్టికి అనుమతులు వున్నాయో లేవో దేవుడెరుగు,వీరు నడిపే వాహనాలు వేగాలకు మాత్రం అడ్డు అదుపు లేకుండా పోయింది.డబ్బే ప్రధాన ఎజెండాగా ఇసుక మాఫియా రెచ్చిపోవడం పక్కన పెడితే,వాహనాలు రొడ్డుపైకి వస్తున్నాయి అంటే దరిదాపుల్లో ప్రజలు బయటకు రావటానికి భయపడుతున్నారు.అసలే ఇరుకు సందులు వేగం మాత్రం 50పైమాటే.ఉదయం 5గంటల నుండి ప్రజలు తమ దినచర్య ప్రారంభించటం ఆక్సిడెంట్ల భయంతోనే గుండెలు గుప్పేట్లో పేట్టుకునే పరిస్థితి.ప్రశాంతం గా వ్యాయామం చేసే వారికి అతి వేగంతో దర్శన మిస్తున్న ట్రాక్టర్లు, అది వదిలేసి పిల్లలు స్కూల్,కాలేజీలకు,పెద్దలు ఆఫీసులకు,కూలీలు పనులకు వెళ్లే సమయంలో ఈ ట్రాక్టర్లు ఇసుక అయితే రెండో ట్రిప్పు,మట్టి అయితే పోటీ పది తొలకలకు మితిమీరిన వేగం,జానలపైకి దూసుకుపోయిన బ్రేక్ మాత్రం వెయ్యారు.

2 లో..

# మద్యం దుకాణాల డ్రా విజయవంతం



- ప్రశాంతంగా ముగిసిన లైసెన్సుల కేటాయింపు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2 లో..



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# వద్దురా నాయనా గుంతల పాలన..

- నియోజకవర్గంలో రోడ్లను బాగు చేయాలి
- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్
-తట్టెడు మట్టి పొయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- అభివృద్ధి నోచుకోని తెలంగాణ ప్రజలు

2 లో..



కొత్తగూడెం ఆర్ సి,,సూర్య (మేజర్న్యూస్)- కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు.









# ప్రధాన రహదారులపై దృష్టి పెట్టండి

2 లో..

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలోని ప్రధాన రహదారులన్నీ ప్రమాదకరంగా మారి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా..కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

- మరమ్మతులు చేయకుంటే..బొగ్గు టిప్పర్లను తిరగనియ్యం
- జిల్లా అభివృద్ధికి కేటాయించే నిధులు ఎక్కడకు పోతున్నాయి.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే రేగా ఆగ్రహం

# వద్దురా నాయనా గుంతల పాలన..





బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి పై పడ్డ గుంతల వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ మీద పెట్టే శ్రద్ధ ప్రజా పాలన మీద లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 22 నెలల కాలం గడుస్తున్న పాడైన రోడ్ల వద్ద తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని మండి పడ్డారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన ఉంటేనే రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. శాశ్వత ప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని, పాడైన రోడ్లను బాగు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ ఇవ్వాలని కోరారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామిని అమలు చేయలేదని, 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను దగా చేశారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, చదువుకునే విద్యార్థినికి స్కూటీలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, పెన్షన్ల పెంపు, మహిళలకు రూ. 2500 వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. తక్షణమే రోడ్లను బాగు చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, లక్ష్మీదేవి పల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ నాయక్, బాబుజానీ, మధు, నిజాం, హైమద్, అశోక్, రాసపల్లి శీను, సురేందర్, బాబా, అమన్, మనోజ్, యుగంధర్, చందు, షణ్ముఖ సాయి, అబ్బు, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారులపై దృష్టి పెట్టండి



గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా గుంతల వద్ద సెల్ఫీలు దిగి డిజిటల్ కాంపెయినింగ్ నిర్వహించారు. సోమవారం అంబేద్కర్ సెంటర్ లోని ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. పార్టీ కార్యాలయం నుండి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ తల్లి విగ్రహం ముందు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పాలనను విమర్శిస్తూ నినాదాలు చేశారు. ధర్నా అనంతరం రేగా మాట్లాడుతూ ఇంత అధ్వాన్నంగా గతంలో ఎన్నడూ చూడని విధముగా కాంగ్రెస్ పాలన చేస్తుందని, నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు ప్రధాన రహదారులు గుంతలుమయంగా మారి నిత్యం ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నాయని వాటివద్ద నుండి వచ్చే సిఎస్ఆర్,డియంఎఫ్టి నిధులు జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలు జిల్లా అభివృద్ధికి ఎందుకు ఉపయోగించడం లేదని ప్రశ్నించారు. మన జిల్లాకు వచ్చే నిధులు ఎక్కడికి పోతున్నాయన్నారు. అసలు స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గం లో ఉన్నట్లా..లేనట్ల అని ప్రజలు మాట్లాడుకుంటున్నారని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాతో ఓవర్ లోడ్ తో నిత్యం వందల లారీలు , సింగరేణి నుండి బిటిపిఎస్ కి బొగ్గు లారీలు తిరుగుతూ ఉంటాయని, అదే రహదారి లో సామాన్య ప్రజలు ప్రయాణం చేయాలంటే ప్రాణాంతకంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ రహదారులపై దృష్టి పెట్టాలన్నారు. ధర్నాలో మణుగూరు మండల పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, పోశం నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, వట్టం రాంబాబు, నూకారపు రమేష్, రవి, దర్శినాల శ్రీను, అక్కి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాడైపోయిన రోడ్ల మరమ్మత్తులకై బిఆర్ఎస్ ఆందోళన.

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు నియోజక వర్గ ఇంచార్జి వనమా వెంకటేశ్వర్లు ఆదేశాలతో రోడ్ల మరమ్మత్తులకై పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ పాల్వంచ బిసిఎం రోడ్డు, దమ్మపేట వెళ్ళు మెయిన్ రహదారిలో చాలా రోజుల నుంచి గుంతలు రోడ్డు మధ్యలో పడ్డవి అట్టి గుంటలను ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి 22 నెలలు గడిచిన ఇంతవరకు మెయిన ఆర్అండ్బి రోడ్డులో తట్టెడు మట్టి పోసినా పాపాన పోలేదని విమర్శించారు. ఈ గుంటల వల్ల వాహనదారులు, ఆంబులెన్స్లు, గూడ్స్ వెహికల్, ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారన్నారు. తక్షణమే ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ ఈ గుంటలను పూడ్చి, మరమ్మతులు చెప్పటాలని, లేని యడల బిఆర్ఎస్ పార్టీ తరపున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దాసరి నాగేశ్వరరావు,దాసరి సురేష్ కుమార్ యాదవ్,దరిమెళ్ళ మురళీకృష్ణ, నడిగట్ల రంజిత్, ఎస్కే షరీఫ్, వరపర్ల జీవన్, ఆర్ అభి, రాజేష్, వినోద్, జన్యవుల విజయ్, పాతకోటి ప్రసాద్, ఎస్కే రియాజ్, సాయి, అఫ్రీద్, షారుక్, ఎస్ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



## జనాభా కు తగిన విధంగా బిసిలకు రాజకీయ రిజర్వేషన్ లు పెంచాల్సిందే



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – ప్రస్తుతం ఉన్న 27% బీసీ రిజర్వేషన్స్ సాధించడంలో బిఎస్పి పార్టీ కీలక పాత్ర పోషించిందనీ, "ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత" అనే నినాదంతో దేశంలో పుట్టిన ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అనీ నేడు తెలంగాణ రాష్ట్రములో న్యాయమైన వాటా కోసం జరుగుతున్న 42% బీసీ రిజర్వేషన్స్ పోరాటానికి బిఎస్పి పార్టీ పూర్తి మద్దత్తు ఉంటుందని బిఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణం లో42శాతం బీసీ రిజర్వేషన్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం కోసం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్స్ 42 శాతం అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం బిఎస్పీ పార్టీ చేసిన పోరాటాన్ని, బహుజన మహనీయుల రాజకీయ ఉద్దేశాన్ని మొత్తం సమాజానికి వివరించి చెప్పాలని జిల్లా బిఎస్పీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కోళ్లపుడి ప్రవీణ్, జిల్లా కోశాధికారి పీకా మల్లికార్జున్, జిల్లా ఆఫీస్ కార్యదర్శి యనగంటి సంపత్, జిల్లా కార్యదర్శి భూక్యా ముత్యాలు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ కొండగొర్ల రమేష్, మహిళా నాయకురాలు గుగులోత్ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల డ్రా విజయవంతం



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, డ్రా ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. లాటరీ విధానంలో లైసెన్సులు కేటాయించి, ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో పాటు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో నిర్వహించబడిందని వివరించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాలకు లైసెన్సులు కేటాయించబడ్డాయని వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలంలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు చట్టబద్ధ నియంత్రణలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలుపై ప్రత్యేక దాడులు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్, వివిధ శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమ తోలకం అదుపు లేని వేగం



భయంతో ప్రజలే వాహనాల నుండి తప్పుకునే పరిస్థితి. ఒక వేళ వీరిని ప్రశ్నించగా ఆక్సిడెంట్ అయితే మేమేం చేస్తాం అనే సమాధానం. ట్రాక్టర్ డ్రైవర్లు నడిపే వేగానికి వాళ్ళు తిప్పే స్టీరింగ్ వారి చేతుల్లో ఆగటం లేదు అంటే వాహనం వారి కంట్రోల్లో లెన్నట్టే. ఇంతకు వీల్లు తోలె సరుకుకు అనుమతి ఉండదు. వీరి బండ్లకు కాగితాలు ఉండవు. ఫిట్నెస్,పొల్యూషన్,ఇన్స్యూరెన్స్,కనీసం నంబర్ ప్లేట్ కు నంబర్ కూడా సరిగ్గా వుండవు. అధికారులు తనిఖీలు నిర్వహించే సమయంలో మాత్రం అన్ని ఉన్న డ్రైవర్లను రంగంలోకి దింపి వారిని బురిడీ కొట్టిస్తారు. ఏదేమైనా అదుపులేని వేగాన్ని నియంత్రించక పోతే స్వచ్ఛందంగా ప్రజలే వాహనాలను ఆపే పరిస్థితి ఉందని బహిరంగంగానే ప్రజలుచెబుతున్నారు.

# గుంతల మయంగా ప్రధాన రహదారులు

-పట్టించుకోని పాలకులు
-డిఎంఎఫ్టి నిధులు ఎటు పోతున్నాయి
- బిఆర్ఎస్ నాయకులు ప్రశ్న



ఇల్లందుఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-ఆనాడు బిఆర్ఎస్ పాలనలో డిఎంఎఫ్టి నిధుల ద్వారా రోడ్డు మరమ్మత్తులు నిర్వహిస్తే నేటి కాంగ్రెస్ పరిపాలనలో ఆ నిధులు ఎక్కడికి పోతున్నాయో అర్థం కావడం లేదని టీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కమిషన్ల కోసం కొట్టుకుంటున్న కాంగ్రెస్ నాయకులకి,జిల్లా మంత్రులకి ప్రజా సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారుల దుస్థితిని తెలియజేస్తూ గుంతల మయంగా ఏర్పడిన రహదారులపై నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చిన భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు సోమవారం నాడు ఇల్లందు మండల, టౌన్ పార్టీ వారి ఆధ్వర్యంలో గుంతల మయంగా ఉన్న ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారి పై బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి రహదారులను మరమత్తు చేసి, గుంటలను వెంటనే పూడ్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటీ రేణుక మాట్లాడుత,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కమిషన్ల పై తప్ప ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులపై ఇక్కడ చూసిన మోకాలి లోతు గుంతలు ఏర్పడి చిన్నపాటి కాలువను తలపించేలా రహదారులు మారి ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగుతున్నా కూడా పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మీరు ప్రజలకు అందిస్తున్న ప్రజా పాలన అని, రహదారులు యమపాషాలుగా మారి ప్రజల పాలిట నరకంగా మారుతున్న కూడా ఎందుకు చోద్యం చూస్తున్నారని ప్రశ్నించారు.ఆనాడు తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ డిఎంఎఫ్టి నిధుల ద్వారా రహదారులను నిర్మిస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆ నిధులు ఎటువైపు దారి మల్లుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది తప్ప ప్రజల కోసం కాదు అని ప్రజాసంక్షేమం కోసం కాదు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 6 గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వాటితో పాటు ప్రధాన రహదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనం అని తక్షణమే గోతులను పూడ్చి ప్రజారవాణాను సౌకర్యవంతంగా అందించాలని ఇకపోతే భవిష్యత్తులో ప్రజాక్షేత్రంలో ప్రజలను కలుపుకొని మరి ప్రజా సమస్యల పట్ల భారత రాష్ట్ర సమితి ఉద్యమిస్తుందని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు లకావత్ దేవీలాల్నాయక్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తోట లలిత శారద, కడకంచి పద్మ ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ దాసం ప్రమోద్, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు కడగళ్ల నారాయణమ్మ, గంద్రతి చంద్రావతి, ఇల్లందు నియోజకవర్గ సోషల్మీడియా,యువజన విభాగం గిన్నారపురాజేష్, కాసాని.హరిప్రసాద్ యాదవ్, సత్తాల. హరికృష్ణ, భూక్యా సురేష్, చాంద్ పాషా, బిపిన్ నాయక్, వార రమేష్,కొంటూ రవి కాంత్, ఇల్లందు పట్టణ నాయకులు నూతంకి వీరభద్రం, కందుల రఘువీర్ రెడ్డి, కుంటా నవాబ్, దుంపటి కృష్ణయ్య, కావేటి రమేష్, మీర్జా బేగ్, వార.రమేష్, బొడ్డుపల్లి సతీష్, మద్ది మల్లేష్,యువజన విభాగం శ్రీరామ్, ఇంతియాజ్ వేమూరి కుమార,ఇల్లందు మండల నాయకులు, మూడు హనుమాన్,, ముస్తఫా, సదరం మహేష్,మంకిని కృష్ణ,బండ పోశం, గని శ్రీహరి, రోహిత్, రాసవంతి శ్రీను, ఆలా బకాష్, కరీం, పూర్ణ, శ్రావణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారే పర్యటన





అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించారు.ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు కొత్త పనిముట్లు అందజేశారు కూలీలు తక్కువ కష్టంతో ఎక్కువ పని చేయగలిగేలా ఈ పనిముట్లు ఉపయోగపడతాయని తెలిపారు. కూలీల కష్టానికి విలువ ఇవ్వడం వారికి సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యత అన్నారు. అనంతరం అశ్వారావుపేట బస్టాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వేలేరుపాడు మండల కేంద్రానికి కొత్త బస్సు సర్వీస్ను ప్రారంభించారు. జెండా ఊపి బస్సును ప్రారంభించి ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ప్రజలకు రవాణా సౌకర్యం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా అవసరం ఉన్న చోట ఇలాంటి సర్వీసులు మరిన్ని ప్రారంభిస్తామని తెలిపారు. మండల కేంద్రంలో కేశిబోయిన వీరాంజనేయులు రమాదేవి దంపతుల కుమార్తె చదరంగంలో నేషనల్ స్థాయికి ఎంపికైన నేపథ్యంలో విద్యార్థిని భవ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. గుమ్మడవల్లి కొత్తూరు గ్రామంలో ఇటీవల ఐటీడీఏ పరిధిలో అశ్వారావుపేట నియోజకవర్గానికి అదనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

-డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ గుర్తింపు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ అధ్యక్షతన సోమవారం స్థానిక విఠల్ రావు భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతకార్మికోద్యమంలో అలుపెరుగని పోరాటానికి ఏఐటియుసి నాంది పలికిందన్నారు. 1920 అక్టోబర్31 న బొంబాయి కేంద్ర గా ఏఐటియుసి ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నడిపింది ఏఐటియుసి 105 సంవత్సరాల సుధీర్ఘ చరిత్రలో కార్మిక హక్కుల కోసం అనేక మంది నాయకులు ప్రాణాలను అర్పించారని నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు ఏఐటియుసి సాదించందని కొనియాడారు. ఇల్లందు కేంద్రంగా ఎఐటియుసి ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని గనులపై కార్మికవాడల్లో ఉత్సవాలు నిర్వహించాలని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు అజ్మీరా కిషోర్, సామల శ్రీనివాస్, ఉడుత ఐలయ్య, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలి

-బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - బూర్గంపాడు మండలంలోని ప్రధాన రహదారులన్నీ పాడైపోయి గుంతలపడి ప్రమాదకరంగా మారాయని రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో బూర్గంపాడులో రాస్తారోకో నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసన సభ్యులు, రేగా కాంతారావు పిలుపు మేరకు మండలంలోని ప్రధాన రహదారులు పై ఏర్పడ్డ గుంతలు వెంటనే మరమ్మతు చేయాలని, బూర్గంపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణా రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. బూర్గంపాడు మండలంలోని రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ సేవలను కాంట్రాక్టు కార్మికులు ఉపయోగించుకోవాలి

-షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు



ఇల్లందుఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం ఆధ్వర్యంలో సింగరేణి జెకె సివిల్ కాంట్రాక్టు కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద సమావేశం జరిగింది.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మిక సంఘాల, ఐక్యపోరాటం వల్లనే సింగరేణిలో ఈఎస్ఐ సౌకర్యం కోసం యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసిందన్నారు.ఈనెల 28, 29 తేదీలలో ఇల్లందులో అవగాహన సదస్సులు జరుగుతున్నందున కార్మికులు, తమ యొక్క కుటుంబ వివరాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ప్రతి సింగరేణి కాంట్రాక్టు కార్మికుడికి ఈఎస్ఐ సేవలు అందేలా యాజమాన్యం చూడాలన్నారు.కార్మికుడి వాటా యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, తరుణ్ జమున గంగ, రాజేశ్వరి సైదా మంజు, బాబురావు లింగమూర్తి చిలకమ్మ దుర్గ, విజయ కిరణ్ పీక్లా, లింగం, నవీన్, ప్రణయ్ సుమన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్న్యూస్)- మండల కేంద్రంలోని పనిచేస్తున్న 108 అంబులెన్స్ వాహనాన్ని సోమవారం హైదరాబాద్ క్వాలిటీ డిపార్ట్మెంట్ అధికారి ఫకీర్దాస్ జిల్లా సమన్వయకర్త సతీష్లు ఆడిట్ నిర్వహించి తనిఖీ చేశారు. వాహనంలోని పరికరాలను వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు అలాగే వాహనం మరమ్మత్తులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.108 సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు108 సిబ్బంది చేస్తున్న సేవలను చూసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పరమ సునీల్ కుమార్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గుంతలమయంగా ప్రధాన రహదారులు

- పట్టించుకోని పాలకులు
-ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కమిషన్ల కోసం కొట్టుకుంటున్న కాంగ్రెస్ నాయకులు,
-జిల్లా మంత్రులకి ప్రజాసమస్యలు పట్టవా..?
-అధ్వాన్నంగా మారిన రోడ్లపై బీఆర్ఎస్ నాయకుల నిరసన





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారుల దుస్థితిని తెలియజేస్తూ గుంతలమయంగా ఏర్పడిన రహదారులపై నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చిన భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపుమేరకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు సోమవారం ఇల్లందు మండల, టౌన్ పార్టీల ఆధ్వర్యంలో మండలంలోని గుంతలమయంగా ఉన్న ఇల్లందు-ఖమ్మం ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీశ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారులను మరమత్తు చేసి గుంటలను వెంటనే పూడ్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కమిషన్లపై తప్ప ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులపై ఎక్కడ చూసిన మోకాలిలోతు గుంతలు ఏర్పడి చిన్నపాటి కాలువను తలపించేలా రహదారులు మారి ప్రజారవాణాకు ఇబ్బంది కలుగుతున్నా కూడా పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మీరు ప్రజలకు అందిస్తున్న ప్రజాపాలన అని, రహదారులు యమపాషాలుగా మారి ప్రజలపాలిట నరకంగా మారుతున్న కూడా ఎందుకు చోద్యం చూస్తున్నారని ప్రశ్నించారు. ఆనాడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ డిఎంఎఫ్టీ నిధుల ద్వారా రహదారులను నిర్మిస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిధులు ఎటువైపు దారి మల్లుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది తప్ప ప్రజలకోసం కాదని ప్రజాసంక్షేమం కోసం కాదని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 6గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వాటితోపాటు ప్రధాన రహదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనం అని తక్షణమే గోతులను పూడ్చి ప్రజారవాణాను సౌకర్యవంతంగా అందించాలని ఇకపోతే భవిష్యత్తులో ప్రజాక్షేత్రంలో ప్రజలను కలుపుకొని మరి ప్రజాసమస్యల పట్ల భారత రాష్ట్రసమితి ఉద్యమిస్తుందని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమనాయకులు దేవీలాల్ నాయక్, నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తోటలలిత శారద, కడకంచి పద్మ, నాయకులు ప్రమోద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, గంద్రతి చంద్రావతి, నియోజకవర్గ సోషల్ మీడియా, యువజనవిభాగం గిన్నారపు రాజేష్, హరిప్రసాద్ సత్తాల హరికృష్ణ, భూక్యా సురేష్, చాంద్ పాషా, బిపిన్ నాయక్, రవికాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిడ్ డే మీల్స్

-ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం, స్టార్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు, విజన్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరుల ఆధ్వర్యంలో కళాశాలలో ప్రతిరోజు భోజనం తెచ్చుకోలేని విద్యార్థుల కొరకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేశారు.సోమవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మిడ్ డే మీల్స్ ను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం నుండి కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు, అడ్మిషన్ల సంఖ్యను పెరిగిందని ప్రశంసించారు. జిల్లా నోడల్ అధికారి హెచ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతం పెంచడానికి విద్యార్థుల ఆకలి తీర్చడానికి లయన్స్ క్లబ్, కళాశాల బృందం చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ సత్య ప్రకాష్, మణుగూరు క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, రీజినల్ చైర్మన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, సెక్రటరీ కృష్ణ ట్రెజరర్ వి కిరణ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండి కుర్షిద్, ఇంజనీర్ ఆదిత్యన్, డాక్టర్ కోటేశ్వరరావు, గాజుల రమేష్ డాక్టర్ సమ్మయ్య డాక్టర్ బివి సత్యనారాయణ, జి నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రావొద్దు

-వాసవీ నగర్‌లో వాటర్ ట్యాంకు నిర్మాణం

-శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)- తాగునీటికి ఎవరూ ఇబ్బందులు పడవద్దని వారి అవసరాలను ముందుగా గుర్తించి మంచినీటి వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. వాసవి నగర్ లో రూ 30 లక్షల వ్యయంతో 40 వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసారు. యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మాణ పరిసరాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామారావు, ఏఈ రామారావు, ఎంపిఓ వెంకటేశ్వర్లు , అరుంధతి,డి బ్రహ్మదేవ్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, ఫోర్టీన్ టైర్ యూనియన్ ప్రెసిడెంట్ దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు,కె.రాము, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే



మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)- బీఆర్ఎస్ పార్టీకి చెందిన యాభై కుటుంబాలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో రైతులకు ఋణ మాఫీ, వరి పండించిన రైతులకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ 5లక్షల నుండి రూ 10 లక్షలకు పెంపు, మహిళా సంఘాలకు రుణాలు, గ్యాస్ సబ్సిడీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు లాంటి మహోత్తరమైన పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మాజీ సర్పంచులు తాటి బిక్షం, సావిత్రి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, గుండగాని నాగేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మత్తుల నిర్వాహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్



గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)- రోడ్ల మరమ్మత్తుల నిర్వహణలో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమయిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపుమేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి నోచుకోవడం లేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పోసిన దాఖలాలు లేవని, గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు సైతం సగంలోనే వదిలేశారన్నారు. వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడుతాయనీ వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ప్రజలకు, ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు చేయకపోయినా అధికారులైన స్పందించి గుంతల మయమైన రహదారులను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, నిట్ట రాములు, అజ్జు, వట్టం రవి, గడ్డం వీరన్న, కుంజ సుధాకర్, ఇర్పా వెంకటయ్య, బొమ్మెర్ల సతీష్, కల్తీ లింగయ్య, జీవన్, కులదీప్, జాడి శ్రీను, కుంజా రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రావొద్దు

**-వాసవీ నగర్‌లో వాటర్ ట్యాంకు నిర్మాణం**
**-శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం**



మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)- తాగునీటికి ఎవరూ ఇబ్బందులు పడవద్దని వారి అవసరాలను ముందుగా గుర్తించి మంచినీటి వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. వాసవి నగర్ లో రూ 30 లక్షల వ్యయంతో 40 వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసారు. యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మాణ పరిసరాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామారావు, ఏఈ రామారావు, ఎంపిఓ వెంకటేశ్వర్లు , అరుంధతి,డి బ్రహ్మదేవ్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, ఫోర్టీన్ టైర్ యూనియన్ ప్రెసిడెంట్ దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు,కె.రాము, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిడ్ డే మీల్స్

**-ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం, స్టార్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు, విజన్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరుల ఆధ్వర్యంలో కళాశాలలో ప్రతిరోజు భోజనం తెచ్చుకోలేని విద్యార్థుల కొరకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మిడ్ డే మీల్స్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం నుండి కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు, అడ్మిషన్ల సంఖ్యను పెరిగిందని ప్రశంసించారు. జిల్లా నోడల్ అధికారి హెచ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతం పెంచడానికి విద్యార్థుల ఆకలి తీర్చడానికి లయన్స్ క్లబ్, కళాశాల బృందం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ సత్య ప్రకాష్, మణుగూరు క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, రీజినల్ చైర్మన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, సెక్రటరీ కృష్ణ ట్రెజరర్ వి కిరణ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండి కుర్షిద్, ఇంజనీర్ ఆదిత్యన్, డాక్టర్ కోటేశ్వరరావు, గాజుల రమేష్ డాక్టర్ సమ్మయ్య డాక్టర్ బివి సత్యనారాయణ, జి నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**



మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)- బీఆర్ఎస్ పార్టీకి చెందిన యాభై కుటుంబాలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో రైతులకు ఋణ మాఫీ, వరి పండించిన రైతులకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విధ్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ 5లక్షల నుండి రూ 10 లక్షలకు పెంపు, మహిళా సంఘాలకు రుణాలు, గ్యాస్ సబ్సిడీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు లాంటి మహోత్తరమైన పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మాజీ సర్పంచులు తాటి బిక్షం, సావిత్రి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, గుండగాని నాగేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు భాగం కేశవులు మృతి

**-నివాళులర్పించిన కూనంనేని, భాగం, సాబీర్ పాషా**



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ, ఏఐకేఎస్ వుమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, సుజాతనగర్ మండలం కొత్త అంజనాపురం గ్రామానికి చెందిన భాగం కేశవులు (83) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. కేశవులుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హైద్రాబాదులో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ప్రజాసంఘాల సమావేశాన్ని ముగించుకొని హుటాహుటిన కొత్త అంజనాపురం గ్రామానికి చేరుకున్నారు. మృతదేహంపై పార్టీ కండువాను, పూలమాలను ఉంచి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సంతాపసభ, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతో భాగం కేశవులు పార్టీకి, ఏఐకేఎస్ సంఘానికి యెనలేని సేవలందించారని, రజబ్ అలీ, గురుప్రసాద్ వంటి సీనియర్ నాయకులకు సమకాలికుడిగా ఈ ప్రాంతంలో సేవలందించారన్నారు. కేశవులు మృతి సుజాతనగర్ ప్రాంత ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటని,అయన ఆశయాల సాధనకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు, సిహెచ్ వెంకటేశ్వర్ రావు, టి వెంకటేశ్వర్ రావు, వివిధ పార్టీల నాయకులు నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మత్తుల నిర్వాహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్**

గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)- రోడ్ల మరమ్మత్తుల నిర్వహణలో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమయిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపుమేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి నోచుకోవడం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పోసిన దాఖలాలు లేవని, గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు సైతం సగంలోనే వదిలేశారన్నారు. వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడుతాయనీ వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ప్రజలకు, ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు చేయకపోయినా అధికారులైన స్పందించి గుంతల మయమైన రహదారులను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, నిట్ట రాములు, అజ్జు, వట్టం రవి, గడ్డం వీరన్న, కుంజ సుధాకర్, ఇర్పా వెంకటయ్య, బొమ్మెర్ల సతీష్, కల్తీ లింగయ్య, జీవన్, కులదీప్, జాడి శ్రీను, కుంజా రవి, తదితరులు పాల్గొన్నారు.



## మెడిటేషన్ పై వైద్యశాలలో అవగాహన



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మండలంలోని సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలో శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, ఆశాకార్యకర్తలకు మెడిటేషన్ పై సోమవారం వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కందుల దినేష్ మాట్లాడుతూ మనస్సు శరీరం ఆలోచనలు,శ్వాస వీటన్నిటిని ,ఒకచోట కేంద్రీకరించి, ఉంచే ప్రక్రియను ధ్యానం, లేదా మెడిటేషన్ అంటారని,జీవితం ఆరోగ్యకరంగా ఎటువంటి ,మానసిక ఒత్తిడి లేకుండా, జీవితం చివరిదాకా, సాఫీగా సాగడానికిధ్యానంఎంతగానోఉపయోగపడుతుందన్నారు. శ్రీ రామచంద్ర మిషన్ హాట్ ఫుల్ నెస్ ,యోగా శిక్షకురాలు మాధురి మాట్లాడుతూ వైద్య సిబ్బందితోపాటు, గర్భిణీ స్త్రీలకు, పిల్ల తల్లులకు, గృహిణులకు,మానసిక ప్రశాంతత ఒత్తిడి నియంత్రణ , సానుకూల ఆలోచనల అభివృద్ధి కొరకు,ప్రభుత్వం వైద్య సిబ్బందికి,ఆశా కార్యకర్తలకు ధ్యానం పై అవగాహన అవసరమన్నారు. నవంబర్ 4నధ్యానంపై వైద్య సిబ్బందికి,ఆశా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోకమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,ఆరోగ్య విస్తరణా అధికారి దేవ, సూపర్వైజర్లు గుజ్జ విజయ,కౌసల్య సింగ్, పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి .వెంకటేశ్వర్లు, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, కిరణ్ ,కుమారి, రజిత, విజయ ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**-అవినీతి క్యాన్సర్ కంటే ప్రమాదం**
**-ఏరియా జీఎం రామ్ చందర్**




మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)– “విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత” అనే నినాదంతో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం మణుగూరు ఏరియాలోను జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద గనులు, డిపార్ట్ మెంట్లలో సింగరేణి ఉద్యోగులతో మరియు పివి కాలనీ, సింగరేణి సేవా భవన్‌లో సింగరేణి సేవా సమితి సభ్యులతో, సింగరేణి హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులతో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ అవినీతి అనేది క్యాన్సర్ కంటే భయంకరమైనదని, అవినీతి అనేది వ్యక్తిత్వాలనే కాకుండా సంస్థల్ని కూడా నిర్వీర్యం చేస్తుందన్నారు. అవినీతి ఎక్కడున్న దాన్ని మొగ్గలోనే తుంచివేయలని, మన సంస్థలో అవినీతి నిర్మూలన, పారదర్శకత ఆవశ్యకతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్‌నాయక్ ఇచ్చిన ఆదేశం మేరకు ప్రతి ఏటా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించబడుచున్నయాన్నారు. యాజమాన్యం ఎంతో మెరుగైన జీతభత్యాలు, సకల సౌకర్యాలు కల్పిస్తున్నదని..అవినీతి అనే ఆలోచన మనసులో రాకుండా ఎక్కడ అవినీతి జరిగినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లటం తమ వంతు నైతిక భాధ్యతగా భావించాలన్నారు. రిక్రూట్మెంట్, కొనుగోళ్ళు, బొగ్గు రవాణా, కాంట్రాక్టులు, సంస్థాగత కార్యకలాపాల నిర్వహణలో ఏరియా ఉద్యోగులు, అధికారులు అవినీతిరహిత మణుగూరు ఏరియా కొరకు కృషి చేస్తూ ప్రతి ఒక్కరూ అవినీతి రహిత సింగరేణికై పాటుపడాలని కోరారు. సంస్థకు ఎంతగా యాంత్రిక శక్తి, శ్రమ శక్తి సామర్థ్యము ఉన్నపటికి, అవినీతి వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని.. మనమందరం యంత్ర శక్తిని, శ్రమ శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించి నిజాయితీ నిబద్ధతతో ప్రతి రోజు పని గంటలను పూర్తి స్థాయిలో సద్వినియోగపర్చుకుంటూ వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం ద్వారా సంస్థ పురోభివృద్ధికి పునరంకితం కావాలన్నారు.అనంతరం అందరి చేత ఇంటెగ్రిటీ ప్రతిజ్ఞ చేయించారు. విజిలెన్స్ వారోత్సవాల పై మరింతగా అవగాహన కలిగించేందుకు గాను సింగరేణి ఉద్యోగులకు, సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు “విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత” అనే అంశంపై వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించనున్నామని ఏరియా అధికార ప్రతినిధి మరియు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం బి.శ్రీనివాస చారి, ఏజిఎం (ఐఈడి) సిహెచ్ రాంబాబు, డిజిఎం (ఫినాన్స్) అనురాధా, పర్చేస్ హెచ్డి సోమ ప్రవీణ్ కుమార్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఏఐటియూసి నాయకులు రాంనర్సయ్య, సిఎంఓఏఐ రిప్రెసెంటేటివ్ పి. రమేశ్ , పర్యావరణ అధికారి జే. శ్రీనివాస రావు, ఐటి మేనేజర్ సాయిల సురేశ్, ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది. ఇతర సేవ సభ్యులు, సింగరేణి హై స్కూల్ హెచ్‌ఎం ఆర్. కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీని విస్మరించిన ఎమ్మెల్యే

**-మొగరాలగుప్ప పాములేరు వాగు పై వెంటనే బ్రిడ్జి మంజూరు చేయాలి.**
**- డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీ లో సీసీ రోడ్లు మంజూరు చేయాలి**
**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్**





ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మొగరాలగుప్ప గ్రామంలో పాములేరు వాగు పై బ్రిడ్జి మంజూరు చెపిస్తానని ఎన్నికల ముందు ఎమ్మెల్యే జారె ఇచ్చిన హామీని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలిపారు. సోమవారం మండలపరిధిలోని మొగరాల గుప్ప గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారని కై సందర్శించి సమస్యలను గుర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మొగరాల గుప్ప గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.గ్రామస్తులు వ్యవసాయ పనులకు,పాశువులు మేతకు వెళ్ళాల్సి వచ్చినప్పుడు గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వర్షాలు కురిసే సమయంలో పనులు ముగించుకుని పశువుల మేతకు వెళ్లిన కాపారులు,వ్యవసాయ కూలీలు ఇంటికి వచ్చే అవకాశం లేక వాగు భీభత్సం తగ్గే వరకు ఆకాలి తో పెద్ద అడవిలో బిక్కు బిక్కు మంటూ గడుపుతూ గ్రామస్తులు భయం గుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారన్నారు. వాగులో వారద ప్రవాహం కారణంగా కొన్ని పశువులు కొట్టుకుపోయిన అనేక సందర్భాలు ఉన్నాయని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.ఎన్నికల ముందు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మొగరాల గుప్ప గ్రామస్తులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొగరాల గుప్ప గ్రామంలో సీసీ రోడ్లు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి రోడ్లు పోయాడం మారిచారని డబుల్ బెడ్ రూం ఇండ్లు కాలనీ తక్షణమే వీధి సీసీ రోడ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులకు వెళ్ళేందుకు రోడ్డు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నిమ్మల మధు,కీసరి వెంకట్రావు, కోంద్రు పపామ్మ,పోట్టా రమేష్,ఉకే లక్ష్మీ, కుంజా వెంకటేష్,కోర్సా వెంకటేశ్వర్లు,కీసరి గోపయ్య, గడ్డం సతీష్,పోడియం సీతారాములు,అంజలి, కీసరి రాజ్ కుమార్, నాగరాజు,లక్ష్మీ, శివ,బుల్లెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీని పరామర్శించిన మెచ్చా

**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**

ములకలపల్లిలో మాజీ జడ్పీటీసీ సున్నం బాబురావు ఇటీవలే వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈకార్యక్రమంలోవారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



## జూలూరుపాడు ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన పురేటి అజయ్

**– స్వాగతం పలికిన కార్యాలయ సిబ్బంది**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు మండల అభివృద్ధి అధికారిగా పురేటి అజయ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర అధికారులు జూలూరుపాడు మండలానికి ఎంపీడీఓగా అజయ్ ను నియమిస్తూ ఈ నెల 13వ తేదీ ఉత్తర్వులు జరిచేసారు. ప్రొబిషన్



అనంతరం అజయ్ ఎంపీడీఓ బాధ్యతల్లో చేరారు.నూతనంగా ఉద్యోగం పొంది, బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ అజయ్ ను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపర్నడెంట్ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసిరామ్, సిబ్బంది మురళి,పలు పంచాయతీల కార్యదర్శులు హరిబాబు, ఖాదర్ మియ్య, నాని బాబు, చరిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి



పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)– తెలంగాణరాష్ట్ర కుమ్మర సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 23 మండలాల సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు బాడిస శంకర్రావు అధ్యక్షతన సోమవారం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు సమాజానికి అభివృద్ధికి ఆమెడ దూరములో ఉన్న కుమ్మరులందరూ ఐక్యంగా ఉంటూ గ్రామస్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేసుకొని ఐక్యంగా ముందుకు సాగుతూ సమాజంలో విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ ఆర్థిక సామాజిక తదితర అన్ని రంగాలలో అభివృద్ధి కావడానికి అందరం ఐక్యంగా కృషి చేయాలన్నారు. కుల వృత్తులకు ప్రమాదం ఏర్పడ్డ ఈరోజులలో గ్రామీణ ప్రాంతాల కుమ్మరులు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వం ఆర్థికంగా సహకరిస్తూ మారుతున్న వృత్తులకు అనుగుణంగా అధునాతన పరికరములను కుమ్మరులకు అందించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చందేటట్లుగా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో గంగాధర వీరయ్య, నిదానం పల్లి బాలకృష్ణ, రేణిగుంట రవి, కొయ్యాడబ్రహ్మం, మల్లెల వీరనారాయణ, తిగుళ్ల శ్రీనివాస్, గంగాధర శ్రీనివాస్, పోరంపల్లి సత్యనారాయణ, పోరంపల్లి కుమార్, పెద్దారపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు రూ 2.50 కోట్ల చెక్ అందించిన బిటిపిఎస్ సిఈ



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సోమవారం మణుగూరు బిటిపిఎస్ సీఈ బిచ్చన్న సీఎస్ఆర్ నిధులకు సంబంధించిన రూ2.50 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకు రూ,21.35 కోట్ల సిఎస్ఆర్ నిధులను బిటిపిఎస్ నుండి అందించామని సీఈ తెలిపారు.

# నిద్రమత్తులో కాంగ్రెసు పాలన

**-రోడ్లు మరమ్మత్తులు వెంటనే చేయాలి**
**-రోడ్ల గుంతలపై బీఆర్ఎస్ పార్టీ నిరసన**



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మాయమాటలతోటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను,అభివృద్ధిని వదిలేసి నిద్రమత్తులో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య పేర్కొన్నారు.సోమవారం కరకగూడెం మండలంలోని అనంతారంలోని బయ్యారం-తాడ్వాయి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను మరమ్మత్తులు వెంటనే చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన సంక్షేమం,అభివృద్ధికి కొండంత దూరంలో వదిలేసి ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందని, జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న పర్యటనలకు మాత్రమే పనికి వస్తారని, ప్రజాభివృద్ధికి శూన్యమని విమర్శించారు. ప్రధాన రహదారిపై ఉన్న గుంతలమయంగా ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారిందని, రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లా మంత్రులు స్పందించి వెంటనే ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని రోడ్లు గుంతలకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుడగం రాము, కొమరం రాంబాబు, అత్తె నాగేశ్వరరావు, రేగా సత్యనారయణ, అత్తె సత్యనారయణ, గుడ్ల రంజిత్, బైరశెట్టి చిరంజీవి, ఊకే రామానాథం, పాయం నర్సింహారావు, గొగ్గల నాగమణి, పసునురి అంజయ్య, నిట్టా ఏడుకొండలు, ఈసం సమ్మయ్య, కోమ్మ ప్రసాద్, సుతారి నాగేష్, బట్టా బిక్షపతి, తాటి వెంగళరావు, యాకుబ్ ఖాన్, ఫాజ్జల్ హుసైన్, రాజేశ్వరరావు, పాయం క్రిష్ణ, అత్తె ముకుందా, ముగిళిపువ్వు వెంకన్న, నిట్టా ప్రభాకర్, సిద్ధి సునీల్, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలి

**-మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



ములకలపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పిలుపుమేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచన మేరకు ములకలపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులందరితో కలిసి గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 3మంత్రులు ఉన్నా అభివృద్ధి లేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పోసిన దాఖలాలు లేవని విమర్శించారు. గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు సైతం సగంలోనే వదిలేశారని, సహజంగా వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడుతాయనీ వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వనిధైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ప్రజలకు,ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలే జగన్నాధపురం(గ్రామం)లోని బిఆర్ఎస్ యువకులు ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక తమ సొంత ఖర్చులతో గ్రామం వరకు గుంతలు పూడ్చుకున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ల పరిస్థితి మరి దారుణంగా ఉందన్నారు. వాటాలు పంచుకోవడం కొద్దిగా పక్కన పెట్టి వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యం...

**-సమస్యలపై దృష్టి సారించని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్..**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య...**
**-ఈనెల 31న గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి...**
**-సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి...**
**-13వ ఎంపీటీసీ సిగ్మెంట్ పరిధిలో కొనసాగిన సిపిఎం పాదయాత్ర..**

భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం గ్రామపంచాయతీకి గత 11 సంవత్సరాలు గా పాలకమండలి లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, పంచాయతీ పరిధిలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, గ్రామపంచాయతీకి ఐఏఎస్ అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న సమస్యలపై దృష్టి సారించడంలో వైఫల్యం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సమరభేరి పాదయాత్రను ఆయన సోమవారం ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యలపై గ్రామ సభ నిర్వహించి నిధులు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా వున్న ఐటిడిఏ పిఓ సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.




**-ఈనెల 31న సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి...**

భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 31వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సమస్యలపై దరఖాస్తులు తీసుకొని ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీకి ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా సమగ్రమైన ప్రణాళిక లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని అన్నారు. కాలనీలలో అవసరమైన చోట డ్రైన్లు నిర్మాణం చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికి అనేక ఇండ్లు ముంపుకు గురవుతున్నాయన్నారు. డ్రైన్లు, సిసి రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి బోర్లు, కల్వర్టులు, తదితర సమస్యలు పాదయాత్ర దృష్టికి వచ్చాయని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**-జగదీష్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి..**

13వ ఎంపీటీసీ సిగ్మెంట్ పరిధిలోని జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీ ఎంపీ కాలనీ మధ్యలో కల్వర్టు నిర్మాణం కోరుకు గత ఆరు నెలల క్రితం గోడలు కట్టి స్లాబు వెయ్యకుండా వదిలేసారని ఆ కల్వర్టు గోడలపై చెక్కబల్ల వేసుకొని కాలనీవాసులు భయం భయంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యపై పలు దఫాలుగా గ్రామపంచాయతీ ఈవో మరియు స్పెషల్ ఆఫీసర్ పిఓకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. నిత్యం పిల్లలు, వృద్ధులు ఆ కల్వర్టుపై ఉన్న బల్లపై నడవడం వల్ల తీవ్రభయంతో ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీలో ఇంటర్నల్ రోడ్లు వేయకపోవడం కొత్తగా అవసరం ఉన్నచోట డ్రైనేజీలు నిర్మించకపోవడంతో చిన్న వర్షానికి కాలనీ ముంపుకు గురవుతుందని ఈ విషయం అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదన్నారు. తక్షణమే జగదీష్ కాలనీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యలపై సమరభేరి పాదయాత్ర కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు అంబోజి రత్నం, డి.కనక శ్రీ, కుంజా శ్రీనివాస్, జీవనజ్యోతి, ఎన్ నాగరాజు, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్,శాఖ కార్యదర్శులు డి రామకృష్ణ, కాకా రమణ,జి.నాగలక్ష్మి, ఎర్నాగుల నాగమణి, పి ముత్యాలరావు,జి. ఝాన్సీ, పుణ్యవతి, ఎస్కే అలేమా, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఏ.జే గౌతమి, వై. పూర్ణిమ దేవి, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సున్నం ప్రవీణ్, కుంజ విజయ, పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బేగం తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై విచారణ చేయండి

**-ప్రజావాణిలో ఆర్డీఓ కు వినతిపత్రం అందించిన సిపిఎం నాయకులు**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకల జరిగాయని సిపిఎం పార్టీ నాయకులు ఆరోపించారు.లబ్ధిదారుల ఎంపికపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కొమ్ముగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆర్డిఓకు వినతిపత్రం అందించారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కొమ్ముగూడెం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిరుపేదలను విస్మరించి స్థానిక అధికారులను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. గ్రామంలో అర్హులైన పేద గిరిజనులను ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులను విస్మరించడం సరైందికాదన్నారు. అప్పటికే పక్కా గృహాలు ఉన్నవారిని, ఆస్తిపరులను ఎంపిక చేసారని తెలిపారు.రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. తక్షణమే కలెక్టర్ విచారణ చేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీధర్ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, గ్రామ శాఖ సభ్యులు భూక్య బిచ్చు, బానోతు రవి, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# చెవుల గోపయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవుల గోపయ్య సోమవారం మరణించారు.సమాచారం తెలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి గోపయ్య పార్దేవ దేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళు ర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ అల్లడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, రామిశెట్టి నాగేశ్వరరావు, ఓబిసి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు, యూత్ జనరల్ సెక్రెటరీ అనిల్ నాయక్ పాల్గొన్నారు.



# శివాలయ పాలకమండలి, సిబ్బందిల నియంతృత పాలన

-పునర్నిర్మాణ వ్యవస్థాపకుడికి గుర్తింపు లేదా..
- రాజకీయరంగులో కార్తీకమాసం...
శివాలయంలో గ్రామస్తులు ఆందోళన....





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో పాలకమండలి, సిబ్బందిల నియంతృత పాలన కొనసాగుతుందని సోమవారం గ్రామస్తులు, భక్తులు ఆందోళన చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన కరపత్రాలలో ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పేరు లేకుండా ముదిరించారని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ను గ్రామస్తులు నిలదీశారు. ఆలయ మేనేజర్ పొంతనలేని సమాధానం చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శిధిలమైన శివాలయాన్ని



2007 ఫిబ్రవరి 7న అన్నపురెడ్డిపల్లి గ్రామస్తుడు మారగాని శ్రీనివాసరావు ఆలయాన్ని పున నిర్మాణం చేసి ప్రతిష్ట చేశారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జరిగే వేడుకల కరపత్రాలలో ఆయన పేరు ముద్రిస్తూ ప్రచారం చేశారని వివరించారు. నూతనంగా ఏర్పడిన పాలక మండలి, ఆలయ సిబ్బంది నియంతృత పాలన వలన భక్తులు ఆలయానికి దూరం అవుతున్నారన్నారు. ఆలయ పునర్నిర్మానం చేసిన ఆయనకు గుర్తింపు లేకుండా చేస్తున్నారని, ఆలయ సిబ్బంది కాంగ్రెస్ నాయకుల కనుసైగల్లోనే విధులు నిర్వహించడం వలన భక్తులు ఆలయానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల పరిపాలనలో ఆలయంలో రాజకీయాలు దూరంగా ఉండేవని, కాంగ్రెస్ పరిపాలనలో ఆలయంలో రాజకీయ నాయకుల జోక్యం వలన ఆలయ ప్రతిష్ట దెబ్బతింటుందని, స్థానిక ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి సహకరించాలి, కానీ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించకూడదని గ్రామస్తులు ఆందోళన చేశారు.

**–ఆలయ మేనేజర్ వివరణ**

ఈ విషయమే ఆలయ మేనేజర్ ను సూర్య దినపత్రిక వివరణ కోరగా ఆలయ ప్రాంగణంలో ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు శిలాఫలకాని ఏర్పాటు చేయమన్నారని, కరపత్రాలలో పాలకమండలి పేరును మాత్రమే ముదిరించాలని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలియజేశారని తెలిపారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రెండు రోజుల్లో ఆలయ నిర్మాణ వ్యవస్థాపకుడు మారగాని శ్రీనివాసరావు పేరుతో నూతన కరపత్రాలు ముద్రిస్తామని తెలియజేశారు.

# గిరిజన దర్బార్ కు వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించాలి

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) – గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలకు ప్రాధాన్యత కల్పించాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ ఆదేశించారు.గిరిజనులు తమ జీవనోపాధికి సంబంధించిన పలు సంక్షేమ పథకాలు లిఖితపూర్వకంగా రాసి అందిస్తే అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరే లాగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు.సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనులు జీవనోపాధికి వివిధ సంక్షేమ పథకాల కొరకు పెట్టుకున్న అర్జీలు ఐటీడీఏ యూనిట్ అధికారులు వాటిని పరిశీలించి తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఆయన సూచించారు.. సోమవారం గిరిజన దర్బార్‌కు పెట్టుకున్న దరఖాస్తులలో పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు,పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు,నూతన చేపల సొసైటీ ఏర్పాటు కొరకు, స్వయంఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు రుణం కొరకు, గిరిజన గ్రామాలలో త్రీపెస్ విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుటకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు,సౌర విద్యుత్ ద్వారా పంట పొలాలలో కరెంటు కనెక్షన్ ఇప్పించుట కొరకు, ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంగా పనిచేయుటకు ఉద్యోగ భృతి ఇప్పించుట కొరకు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని, గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్లో పొందుపరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, గురుకులం ఆర్సిఓ అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏఒ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పివి టిజి అధికారి రాజారావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణ రావు, ఎల్ టి ఆర్ డి టి వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ లింగా నాయక్, జీసిసి మేనేజర్ జయరాజ్, ఏవో నరేందర్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్లన్నీ అస్తవ్యస్తం

-జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న..
పట్టించుకోనే నాథుడే లేడు..
-కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గం
సంతోషంగా లేదు
-బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానే
రామకృష్ణ, అకోజ్ సునీల్ కుమార్



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)– భారతరాష్ట్ర సమితి జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ సూచన మేరకు భద్రాచలం మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై నియోజకవర్గంలో ఉన్న ప్రధాన రహదారి తక్షణమే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు మానే రామకృష్ణ, భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రోడ్లన్నీ విధ్వంసం పాలయ్యాయని, అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం అభివృద్ధి చేయకపోయినా ప్రజలకు ప్రయాణ సౌకర్యము కోసం ఇసుక లారీల కారణంగా పాడైపోయిన రహదారులను నిర్మించే స్థితిలో ప్రభుత్వ పెద్దలు లేరని, ఇసుక రవాణా మీద ఉన్న దృష్టి ప్రజల అభివృద్ధి మీద లేకపోవడం బాధాకరమన్నారు.ఇసుక దోపిడీతో రోడ్లన్నీ పాడైపోయి ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీనా మేసాలు లెక్కిస్తుందన్నారు. భద్రాచలం పట్టణంలో అసంపూర్తిగా అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని స్థానిక ఐటిడీఏ పిఓ నిరంతరం వెళ్లే ప్రధాన రహదారి కూడా గుంటల మయం అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కనీసం పట్టింపు లేకుండా జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా రాజు,బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, బాసిపోయిన మోహన్‌రావు, అంబటి కర్ర కృష్ణ, పార్టీ నాయకులు కుందూరి అప్పారావు,కాపుల సూరిబాబు, పసుపులేటి రమేష్, ఇమంది నాగేశ్వరరావు, జక్కం గోపి, కొల్లిపాక శివ, ఆకోజు పృద్వి, తాండ్ర ప్రసాద్, ఎస్కే అబ్దుల్ ఖాదర్, చిట్టిమల్ల అనిల్ కుమార్, కల్లూరి శ్రీరాములు, మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ప్రియాంక, రవికుమారి కామేశ్వరి, సలోమి, తదితరులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-ఇల్లందు జడ్జి కీర్తిచంద్రికారెడ్డి
-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు సివిల్ కోర్టు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకావద్దని, ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మత్తు పదార్థాలతో పట్టుబడితే జరిమానాతో పాటు జైలుశిక్ష పడి జైలుకు వెళ్ళాల్సి వస్తుందన్నారు. తల్లితండ్రుల ఆశలను వమ్ము చేయకుండా చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రసాదరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి ఉమామహేశ్వరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

-ఎమ్మెల్యేలు కోరం, రాందాస్ నాయక్

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలుచేయు ట్రేడర్లతో సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఇల్లందు, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, రాందాస్ నాయక్, రైతుకమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యాపారస్తుతో సమావేశం నిర్వహించి రైతులకు లబ్ధి చేకూరేవిధంగా వ్యాపారం కొనసాగించాలని మార్కెట్ కు ఆదాయం వచ్చేవిధంగా వ్యాపారస్తులు అందరూ సహకరించాలని కోరారు. రైతు సంక్షేమమే ద్యేయంగా తమ ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, ఇల్లందు, టేకులపల్లి సొసైటీ చైర్మన్లు మెట్లకృష్ణ, లక్కినేని సురేందర్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాళోత్ బావుసింగ్, భుక్యా అశోక్, కుంజా వసంతరావు, బొళ్ళి రాజు, భుక్యా శివలాల్, జారె సమ్మక్క, గుగులోత్ గబ్రు, కుంజా వసంతరావు, వ్యాపారస్థుల అధ్యక్షులు జుగల్ కిషోర్, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28.29.30 పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు

**-పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు విజయ్**




కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి.డి.ఎస్.యూ సమావేశం సోమవారం నిర్వహించారు. పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపన కై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నదని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రినికేటాయించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. గురుకులాలలో విష ఆహారం విద్యార్థులు మరణాలపాలవుతున్నారని, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. సమస్య ఉత్పన్నమైయినప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షించడం తప్ప పరిష్కరించిన పాపాన ఏ అధికారి, పాలకులు గాని లేరన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసిందని, విద్యారంగా అభివృద్ధిలో గిరిజన ప్రాంతం అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంపదను తరలించుకోవడమే తప్ప ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనలోనే పాలకులు లేరన్నారు. రాష్ట్ర నాలుగవ మహాసభ జిల్లా విద్యార్థులు అదేవిధంగా మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ సంతోష్. నవ్య. లక్ష్మి. వెన్నెల. ప్రవళిక. అరుణ్. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెల నగర్‌లో నీటి ,కరెంటు రోడ్డు సౌకర్యాలు కల్పించాలి

**-ఆవాజ్ పట్టణ కార్యదర్శి, జలాల్ డిమాండ్**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెంలో 75 గజాల ప్రభుత్వ స్థల లబ్ధిదారుల వెన్నెల నగర్ కాలనీలో నీటి, సమస్య కరెంటు సమస్య ,రోడ్ల సమస్య తక్షణమే పరిష్కరించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో ధర్నా ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత కొత్తగూడెంలో గత ప్రభుత్వం ఇచ్చిన 75 గజాల స్థలంలో సౌకర్యాలు కల్పించడంలో కాలయాపన సరైంది కాదని స్థలాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించకుండా వదిలేశారని తెలిపారు. నీళ్లు లేకుండా ఇండ్లు ఎలా కడతారని అధికారులను ప్రశ్నించాలి. గతంలోనే అక్కడ సమస్యలు పరిష్కరించమని అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసి ఆందోళనలు చేసినప్పటికీ దృష్టి సారించకపోవడం బాధాకరమని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు 45 రోజుల్లో ముగ్గు పోసుకోకపోతే రద్దు అవుతుంది అంటూ అధికారులు హడావుడి చేస్తున్నారు తప్ప ఆ కాలనీలో సమస్యలు పరిష్కరించకపోతే కట్టుకోలేరనే ఆలోచన చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అనేక స్థలాల్లో విద్యుత్ పోల్లు ఉన్నాయని ఆ నిరుపయోగ విద్యుత్ స్తంభాలను తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదన్నారు. అక్కడ సమస్యలు పరిష్కరించే దాకా ఎలాంటి ముగ్గులు వేసుకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి అక్కడి సమస్యలు పరిష్కరించి నిరుపేదలు ఇల్లు కట్టుకునే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ సుజాతకు అందించారు. సానుకూలంగా స్పందించిన ఆమె మాట్లాడుతూ అక్కడి సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**– జీఎంకి మెమొరాండం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో జీఎంకి మెమొరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు మాట్లాడుతూ కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ నెల జరిగిన సర్ఫేస్ ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్ కౌన్సిలింగ్ లో అవకతవకలు జరిగాయని, జూనియర్ టెక్నీషియన్స్ ను సత్తుపల్లి కి పంపి అక్కడ విధులు నిర్వహిస్తున్న సీనియర్ టెక్నీషియన్స్ ను ఏరియాలోని డిపార్ట్మెంట్స్‌లో సర్దుబాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. జరిగిన కౌన్సిలింగ్ నీ రద్దుచేసి మళ్ళీ కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం బదిలిచేసి సీనియర్ కార్మికులకు న్యాయం చెయ్యాలనీ కోరారు. అదేవిధంగా వికె కోల్ మైన్‌లో పంప్‌ఆపరేటర్ ఖాళీలను భర్తీ చేయాలని, పంప్ ఆపరేటర్ యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు అర్హతను, యాక్టింగ్ మాస్టర్స్ బట్టి వారికి ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్,ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శిలు హుమాయూన్,ఎంఆర్ కే ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, బండి వెంకటరమణ, ప్రభాకర్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతల మరమ్మతులు తక్షణమే చేయాలి

**-బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాస్తోరోకో**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు కొత్తగూడెం పట్టణం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి ఇల్లందు బైపాస్ రోడ్డులో ఏర్పడిన గుంతలు తక్షణమే మరమ్మతులు చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం రాస్తోరోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జక్కం సందీప్, ఆలీ బేగ్, షారుఖ్, మాలోత్ సాయి, వల్లపు నవీన్, కుంచం హేమంత్ సాయి, అకిల్, రోహిత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ నగర్ సమీపంలో బార్, బెల్ట్ షాప్ లు పెట్టొద్దు

**– ఐటీడీఏ పిఓకు వైయస్సార్ నగర్ వాసులు వినతి..**



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏకు ఎదురుగా ఉన్న వైయస్సార్ నగర్ సమీపంలో బార్, బెల్ట్ షాపులు ఉండటం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని ఈ క్రమంలో ఈ ప్రాంతంలో వీటిని ఇక్కడి నుంచి ఎత్తివేయాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ కు వైయస్సార్ నగర్ వాసులు సోమవారం ఐటీడీలో జరిగిన గిరిజన దర్బార్లో వినతి పత్రం అందజేశారు. గుడి, బడి పక్కనే ఉన్నా ఈ ప్రాంతంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పిఓ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన మ్యూజియం ఇటీవల ఆధునికరించడం జరిగిందని ఈ ప్రాంతంలో యాత్రికులు, భక్తులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు నిత్యం సంచరిస్తుంటారని మద్యం దుకాణాలు ఈ ప్రాంతంలో ఉండటం వల్ల అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి బార్,బెల్ట్ షాపులు ఇక్కడి నుంచి ఎత్తివేయాలని పి.ఓకు విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పిఓఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కార్యదర్శి కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జి. రవి, తోకల చిన్న పాపయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా నెక్సన్ షోరూం ప్రారంభోత్సవం

భద్రాచలం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లో ఎస్.ఎల్.బి.టి పెయింట్స్ అండ్ జనరల్ నెక్సన్ షోరూం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలంలో టెక్నాలజీతో కూడుకున్న "నెక్సన్ షోరూం" ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎల్బీటీ అధినేతలు సెట్టి వేణు, భూమా తేజ లు ఎమ్మెల్యే వెంకటరావుకి, పోదాం వీరయ్య కు శాలువతో సత్కరించారు. అనంతరం పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, బంధువులు ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



సూర్య
మంగళవారం 28, అక్టోబర్ 2025

# ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దు

- గ్రామపంచాయతీ అధికారులదే బాధ్యత..
- నిర్లక్ష్యం వహిస్తే గ్రామపంచాయతీ అధికారుల పై చర్యలు తప్పవు..
- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, ఐటిడిఏ పీవో బి, రాహుల్..





భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల నుండి కాక దేశ విదేశాల నుండి భక్తులు అధికముగా భద్రాచలం తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో కుటుంభాలు సభ్యులసైతం గోదావరి నదిలో స్నానాలు చేస్తారు. కనుక గోదావరి కరకట్ట ప్రదేశాలన్నీ శుభ్రంగా ఉండేలా చూసే బాధ్యత అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ట, ఐటీడీఏ పిఓ బి,రాహుల్‌తో కలిసి గోదావరి కరకట్ట ప్రాంతంలో పర్యటించారు.. గ్రామపంచాయతీ, అధికారులు స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్, మృణాల శ్రేష్ట, పిఓ బి,.రాహుల్ మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తడి చెత్త పొడి చెత్తను సేకరణ బాధ్యత గ్రామపంచాయతీ అధికారులు చూడాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. భక్తులు గోదావరిలో స్నానం ఆచరించిన తరువాత ప్లాస్టిక్ సంచులుగాని ఇతర వ్యర్థ పదార్థాలు గానీ కరకట్ట ప్రదేశాలలో వేయకూడదని, గతంలో భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలు చెత్తను ఇష్టం వచ్చినట్టుగా కరకట్ట ప్రదేశాలలో పడవేయడం వలన ఊపిరాడనంతా పొగ వ్యాప్తి చెంది రామాలయం ప్రాంత ప్రజలు శ్వాస కోస వ్యాధులకు గురయ్యారని, పొగలు కమ్ము కోవడంతో భక్తులు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ క్రమంలో కరకట్ట ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, తడి చెత్త కానీ, పొడి చెత్త కానీ ఎవరు కరకట్ట ప్రదేశాలలో వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని కాపలా ఉంచాలని, ఈవో శ్రీనివాస్ కు ఆదేశించారు. భద్రాచలం పట్టణం వార్డులలో సేకరించిన చెత్తను కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా చర్యలు చేపట్టాలని కరకట్ట పక్కన చెత్తను పడేయడం వలన దోమలు ప్రబలి భద్రాచలం ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందని, అందుకు ప్రజలు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించి తడి,పొడి చెత్త వేరువేరుగా మీ వద్దకు వచ్చే గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో మాత్రమే వేయాలని, ఎక్కడపడితే అక్కడ ఇష్టం వచ్చినట్టు పడవేయకూడదని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా ప్రతి వార్డు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాలని ఆయన అన్నారు. భద్రాచలం ప్రాంత ప్రజలు భక్తులు ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై భద్రాచలం పట్టణాన్ని పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరిసేలా చేసి సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ చైతన్య,భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, గ్రామపంచాయతీ ఇఓ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం




భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోమవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో దెబ్బనూతల గ్రామ గిరిజనులతో చాలా సేపు ముచ్చటించి గ్రామస్థుల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై క్షేత్రస్థాయిలో సమీక్ష గ్రామ ప్రజలు తమ సమస్యలను వీరయ్య దృష్టికి తీసుకురాగా ఆయన వాటిపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని అయన హామీ ఇచ్చారు. ప్రధానంగా, గ్రామంలోని సర్వే నెంబర్ 17లో సుమారు 30 మంది రైతులు 1985 సంవత్సరం నుండి సాగులో ఉన్నా, ఇప్పటివరకు వారికి భూయాజమాన్య హక్కు పత్రాలు అందలేదని మా సాగు మా భూములకు హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని కోరారు. ఈ భూములను ఇరిగేషన్ శాఖ సీ.ఏ. భూములుగా అటవీశాఖకు బదిలీ చేయాలనే యోచనలో ఉన్న విషయం గమనించిన వీరయ్య సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కారణంగా ఎక్కువ నష్టపోయిన మండలాలు చర్ల, దుమ్ముగూడెం కావున, ఈ ప్రాంతాల్లోని భూములు సీ.ఏ. భూముల కింద చూపకూడదని కలెక్టర్ ని ప్రత్యేకంగా కోరినట్లు అయన తెలిపారు. తదనంతరం ఆయన వ్యక్తిగతంగా అటవీ ప్రాంతాన్ని సందర్శించి భూముల స్థితిగతులను పరిశీలించారు.

**–దుమ్ముగూడెం తహశీల్దార్‌తో మాట్లాడిన పొదెం వీరయ్య...**

భూభారతి వెబ్‌సైట్‌లో వివరాలు సక్రమంగా అప్డేట్ చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహశీల్దార్ వెంటనే స్పందించి ఆన్‌లైన్‌లో అవసరమైన సవరణలు చేపడతామని హామీ ఇచ్చారు.

గ్రామ ప్రజలు ఇంకా త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్‌లు, పాఠశాలలో అదనపు తరగతి గదులు, ఎలక్ట్రికల్ సదుపాయాలు, మరుగుదొడ్ల నిర్మాణం, సిసి రోడ్లకు సైడ్ గ్రావెల్ పనులు, నూతన అంతర్గత రహదారులు వంటి అంశాలను కూడా వీరయ్య దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని 89 కుటుంబాల్లో కేవలం 17 కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయని, మిగతా అర్హులందరికీ ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరగా, ఆయన దానిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచనేని వినీల్, సీనియర్ నాయకులు నటరాజు స్వామి, తమల వెంకటేశ్వర్లు, కొల్లపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, కాపుల శ్రీను, తిరుపతి రావు, మండల, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు సీనియర్ న్యాయవాది ఆర్థిక సహాయం



భద్రాచలం ఆర్ సి, సూర్య మేజర్ న్యూస్)– భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులకు సీనియర్ న్యాయవాది ఎం వి రమణారావు వారి కుటుంబ సభ్యులు సోమవారం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సమక్షంలో రూ 50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పంచాయతీ కార్మికులు విద్యార్థులు పట్టణ ప్రముఖులు స్వచ్ఛంద సంస్థల సహకారంతో గోదావరి కరకట్ట ప్రాంతంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాహుల్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పంచాయితీ శ్రీనివాసరావు తో పాటు సీనియర్ న్యాయవాది రమణ రావుతోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణారావు పంచాయతీ కార్మికులు పడుతున్న కష్టాన్ని చూసి స్వచ్ఛందంగా వారి కుటుంబ సభ్యులు తరఫున రూ50 వేలు ఆర్థిక సహాయాన్ని పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. సందర్భంగా పిఓ సబ్ కలెక్టర్ న్యాయవాది రమణారావుని అభినందించారు.

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని గంగారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సోమవారం కల్పించినట్లు బోడుఎస్ఐ. పి .శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం %–% డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా, గంగారము గిరిజన ఆశ్రమ పాఠశాలలో, గంజాయితో పాటు, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై ,విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ,ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గాని, వ్యక్తుల సమాచారం గాని తెలిస్తే ,స్థానిక పోలీసులకు గాని, 100 నంబర్‌కు డయల్ చేసి తెలుపాలన్నారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి వ్యక్తి మృతి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పడుగోనిగూడెం గ్రామానికి చెందిన ఊకె పుల్లయ్య (నవీన్ ) (25) మద్యానికి బానిసై ఒంటరితనంతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తుండగా ఆదివారం రాత్రి మృతి చెందాడు. గుండాల ఎస్ఐ సైదా రావూఫ్ కేసు నమోదు చేసి మృతదేవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య

మంగళవారం 28, అక్టోబర్ 2025

# కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్, ఎం. షాలేం రాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం,సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యముతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందనున్నారు. సింగరేణి ఉద్యోగులందరూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేయాలన్నారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా లో ప్రతి ఒక్కరూ లాలూచి పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్దికి పాటుపడాలన్నారు. ప్రతీ ఫైల్ ను కూడా అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. "జాగరూకత : మా భాగస్వామ్య బాధ్యత అనునది ఈ సంవత్సర విజిలెన్స్అవగాహన వారోత్సవాల నినాధము అని తెలిపారు. ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు గారు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. అదే విదముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు, అధిపతులు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర విభాగల అధిపతులు, అధికారులు,జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో 'విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సెంట్రల్ విజిలెన్స్ కమిషన్.. సింగరేణి సంస్థ ఛైర్మన్, డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఈ నెల 27 నుండి నవంబర్ 2వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు, సింగరేణి విధ్యా సంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయములో జిఎం(ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరక్టర్ డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిధిగా డైరక్టర్ (ఈ,ఎం) ఎం.తిరుమల రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత " అనే నివాదం ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని, ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ప్రారంభానికి ముందు నుండే ప్రచార కార్యక్రమాల నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విజిలెన్స్ విభాగం కూడా సింగరేణి సంస్థలో అంతర్భాగమని, ఇది సంస్థలో శ్రేష్టతని తీసుకురావటానికి కృషి చేస్తుందని, మనం మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ, పారదర్శకత అవసరమని, దాని ద్వారా సంస్థ, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ది చెందుతుందన్నారు. సంస్థలో అందరూ నిబద్ధతతో పని చేయటం ద్వారా సంస్థ భవిష్యత్తు అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతారు అని తెలిపారు. అవినీతికి వ్యతిరేక ప్రచారంలో భాగముగా జరిగే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ప్రతిఒక్కరూ స్వచ్చందంగా పాల్గొని సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా, పారదర్శకముగా, అంకితభావముతో నిర్వహించాలని, సంస్థలోని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారులకు ధృష్టికి తీసుకొచ్చి అవినీతి కార్యకలాపాలను



ప్రారంభదశలోనే అరికట్టే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ ఎస్డి షాకీర్ మొహినుద్దీన్ విజిలెన్స్ ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిధిగా డైరక్టర్ (ఈ, ఎం) ఎం.తిరుమలరావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ అధ్యక్షుడు ఎస్.వెంకటా చారి, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలి

**-ఫారెస్ట్ అధికారులు పంటచేలను ధ్వంసం చేయడాన్ని ఆపాలి**
**-నవంబర్ 17న పాల్వంచలో జరుగు ర్యాలీ, సదస్సును విజయవంతం చేయండి**
**-తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర నాయకులు మోర రవి**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ఆదివాసుల సాగులో ఉండి, సర్వే చేసిన పోడు భూములకు అన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు పంటచేలను ధ్వంసం చేయడాన్ని ఆపాలని, ఆదివాసి గ్రామాల సమగ్ర అభివృద్ధిని కోరుతూ.. నవంబరు 17న పాల్వంచలో జరిగే ర్యాలీ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోర రవి పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్ లో తెలంగాణ రైతు కూలి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోర రవి మాట్లాడుతూ.. తరతరాలుగా అడవి జీవనాధారంగా మనుగడ సాగించిన ఆదివాసులకు భూమిపై హక్కులు కల్పించకపోవడం పాలకుల నిర్లక్ష్యమేనని, దేశంలో అనేక షెడ్యూల్ ఆదివాసి చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలు కావడం లేదన్నారు. గత పాలకులు పోడు భూముల సమస్యను పాక్షికంగా పరిష్కరించారు తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ఏజెన్సీలో ఫారెస్ట్ అధికారులు ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూముల్లో పంటలను ధ్వంసం చేస్తూ, ఆదివాసి గ్రామాల్లో రోడ్లు, కరెంటు, మంచినీరు, ఇతర మౌలిక సమస్యల విషయంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. పోడు భూముల సమస్య పట్ల పాలకుల ద్వంద్వ విధానాల వల్ల ఫారెస్ట్ అధికారులకు, పోడు సాగుదారులైన ఆదివాసీలకు మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఎన్నికల సందర్భంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆదివాసుల సాగులో ఉన్న సర్వే చేసిన పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీ గ్రామాల సమగ్ర అభివృద్ధిని కోరుతూ.. తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 17న పాల్వంచలో జరుప తలపెట్టిన ర్యాలీ, సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్, జిల్లా ఉపాధ్యక్షులు కుంజ వెంకటేశ్వర్లు, సోడి రామకృష్ణ, బండ రాంబాబు, బాలు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంజ సోమక్క, తోలెం మమత, కనితి వెంకటమ్మ, సూరమ్మ, రామక్క, ధనమ్మ, వజ్జ నాగమణి, కొమరం ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిటిపిఎస్ ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయండి

**-ఆర్. మధుసూదన్ రెడ్డి.**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– బిటిపిఎస్ సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని, రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర సమస్యలను పరిష్కరించాలని స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు రోడ్డును తక్షణమే బాగుచేసి ప్రమాదాలను నివారించి, దుమ్ము, ధూళిని అరికట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీటీపీఎస్ గేటు ముందు జరిగే ధర్నాలో పార్టీలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి కోరారు. ధర్నా విజయవంతం కోసం వివిధ గ్రామాలలో గ్రూప్ మీటింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు.

# ఇందిరమ్మ గృహ మంజూరు లోఎల్ టు నుండి ఎల్ వన్ కు మార్చాలని గ్రీవెన్స్ లో వినతి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–ప్రజా పాలన దరఖాస్తు ఎంక్వయిరీలో ఇందిరమ్మ గృహ మంజూరు లో స్థలం ఉండి కూడా స్థలము లేని (ఎల్ టు) జాబితాలో తమ పేర్లు నమోదు అయ్యాయని రామవరం చెందిన చల్ల రమ్య, బోదాసు జ్యోతి లు గ్రీవెన్స్ లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముని గడప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీవోకు వివరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఉండి కూడా స్థలములేని జాబితాలో (ఎల్ టు) ప్రచురించారని తెలిపారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా సుమారు 30 పేర్లు ఎల్ వన్ లో నమోదు కావలసిన పేర్లను ఎల్ టు లో ప్రచురించడం జరిగిందని ఈ టెక్నికల్ సమస్యను పరిష్కరించి వారి పేర్లును ఎల్ వన్ జాబితాలోకి తీసుకురావాలని ఆర్డీవో వివరించారు. వినతి పత్రం అందించిన వారిలో ఉప్పతల శ్రీనివాస్, చల్ల రమ్య ,బోదాసు జ్యోతి బోదాసు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ సిబ్బందికి, కూలీలకు ఉపయోగకరంగా ఉండాలి

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–సామాజిక తనిఖీ అనేది సిబ్బంది ఉత్సాహంగా పనిచేయడానికి, కూలీలకు ఉపయోగకరంగా ఉండాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. పాల్వంచ మండలంలో 2024–25 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంటను కంచ కాపాడిన విధంగా ఉపాధి హామీ పథకాన్ని సామాజిక తనిఖీ కాపాడుతుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ, అటవీశాఖ ద్వారా నిర్వహించిన పనులు సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎస్ఆర్పీలు సుధాకర్, రాజశేఖర్, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, డిఆర్పిలు, క్షేత్ర, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

